

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

సంపుటి : 14 సంచిక : 34 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 02-02-2026 పేజీలు :12 వెల :03/-


మహారాష్ట్ర డిప్యూటీ సిఎంగా సునేత్ర పవార్ కానున్నారా?



# రాష్ట్రాభివృద్ధికి కేంద్ర బడ్జెట్‌లో వరాలు

**-రాష్ట్రానికి రేర్ ఎర్త్ కారిడార్.. 'పూర్వోదయ'లో ఈస్ట్ కోస్ట్ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి**

**పల్లె వెలుగు**




ఆంధ్రప్రదేశ్‌లో మైనింగ్, ఉత్పత్తి, పరిశోధన, క్రమబద్ధీకరణను ప్రోత్సహించేందుకు రేర్ ఎర్త్ కారిడార్ నెలకొల్పుతామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. బడ్జెట్ ప్రసంగంలో ఆమె మూడుసార్లు ఆంధ్రప్రదేశ్ పేరు ప్రస్తావించారు. పూర్వోదయ పథకం కింద ఆంధ్రప్రదేశ్ సహా ఐదు పూర్వోదయ రాష్ట్రాల్లో సమగ్ర ఈస్ట్ కోస్ట్ పారిశ్రామిక కారిడార్‌ను అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా ఉన్న ఈ కారిడార్ కోల్‌కతా నుంచి కన్యాకుమారి వరకు 2,500 కిలోమీటర్ల మేర విస్తరించింది. దేశంలో ప్రపంచ స్థాయి ట్రెక్కింగ్, హైకింగ్ సౌకర్యాలను హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూ కశ్మీర్, పశ్చిమ ఘాట్లతో పాటు తూర్పు ఘాట్లలో కీలకమైన అరకు లోయలో కల్పించనున్నారు. ఏపీ, తమిళనాడులో పులికాట్ సరస్సులో పక్షుల విహారాన్ని సందర్శించేందుకు ఏర్పాట్లు చేయనున్నారు. సిటీ ఆర్థిక మండలిలో భాగంగా ఐదేళ్లపాటు రూ.5 వేలకోట్లు కేటాయిస్తున్నట్లు బడ్జెట్‌లో ప్రకటించడంతో అమరావతికి నిధులు లభించే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.

# మీ ఆదేశాలతోనే ఫోన్ ట్యాపింగ్ జరిగిందా?

**హైదరాబాద్ బ్యూరో పల్లె వెలుగు :**



తెలంగాణ రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును సిట్ అధికారులు ఆదివారం హైదరాబాద్ నందినగర్‌లోని కెసిఆర్ నివాసంలో నాలుగున్నర గంటలపాటు విచారించారు. ఇంటి వెలుపల వేలాది మంది కార్యకర్తల నిరసనలు, నినాదాలు ఒకపక్క సాగుతుండగా, ఆరుగురు సిట్ అధికారులు మాజీ సిఎంను ప్రశ్నించారు. సిట్ అధికారులు అడిగిన పలు ప్రశ్నలకు నేరుగా సమాధానమిచ్చిన కెసిఆర్డ మరికొన్నిటికి ఎదురు ప్రశ్నించినట్లు సమాచారం. 'ఇదంతా సిల్లీ వ్యవహారం. కేవలం రాజకీయ కక్షతోనే సాగిస్తున్న డ్రామా' అని ఆయన అసహనం వ్యక్తం చేసినట్టు తెలిసింది. సిట్ ఇచ్చిన నోటీసుల మేరకు కెసిఆర్ ఆదివారం భారీ కాన్వారుతో ఎర్రవల్లి ఫాం హౌస్ నుంచి మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో నందినగర్ నివాసానికి చేరుకున్నారు. సిట్ అధికారులు కూడా అదే సమయానికి అక్కడకు వచ్చారు. రాకుండా కెసిఆర్ నివాస పరిసరాల్లో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నగర స్పెషల్ బ్రాంచ్ జాయింట్ కమిషనర్ విజరుకుమార్, మహేశ్వరం డిసిపి నారాయణరెడ్డి, గ్రేహౌండ్స్ కమాండెంట్ రవీందర్ రెడ్డి, కూకట్‌పల్లి డిసిపి రితురాజ్, శంషాబాద్ అదనపు ఎస్‌పి ఎఎస్ రావు, ఎసిపిలు శ్రీధర్, వెంకటగిరి మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో విచారణ ప్రారంభించారు. విచారణ గదిలోకి న్యాయవాదులను అనుమతించలేదు. విచారణ మొత్తాన్ని వీడియో రికార్డింగ్ చేశారు.



# వాణిజ్య గ్యాస్ ధర రూ.50 పెంపు

**●బడ్జెట్ రోజునే చిన్న హోటళ్లు, వినియోగదారులపై భారం**

**న్యూఢిల్లీ పల్లె వెలుగు :**

బడ్జెట్ రోజునే కేంద్రం ప్రజలకు షాకిచ్చింది. దేశవ్యాప్తంగా 19 కిలోల వాణిజ్య వంట గ్యాస్ (ఎల్‌పిజి) సిలిండర్ ధరలను రూ.50 వరకూ చమురు సంస్థలు పెంచి ఆదివారం అమలులోకి తీసుకొచ్చాయి. తాజా ధరల పెంపుతో చిన్న హోటళ్లు, దుకాణాలు, వినియోగదారులపై ప్రభావం పడనున్నది.(విశాఖలో రూ.1747 నుంచి రూ.1794కు, కర్నూలులో రూ.1875 నుంచి రూ.1925కి పెరిగింది. చెన్నైలో సిలిండర్ ధర రూ.50 పెరగగా.. కోల్‌కతా, ముంబయి నగరాల్లో రూ.49.50 చొప్పున, హైదరాబాద్‌లో రూ.49 పెరిగింది. ఈ ధరల పెరుగుదలతో హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాలు, మెస్‌లు, క్యాటరింగ్ సర్వీసులు, టీస్టాళ్లు, బేకరీలు, కేఫ్‌లు, హాస్టళ్లు, లాడ్జిలు, చిన్న ఆహార ఆధారిత వ్యాపారాలపై ప్రత్యక్ష ప్రభావం పడనున్నది. చిన్న హోటళ్లు, దుకాణాల యజమానులకు తాజా నిర్ణయం భారం కానున్నది. ఈ పెంపుతో వినియోగదారుల జేబులకు చిల్లు పడనుంది.

# నేరమయ రాజకీయాలే వైసీపీ సిద్ధాంతం- జగన్ అండ్ కోపై సీఎం చంద్రబాబు ఫైర్

**అమరావతి, ఫిబ్రవరి 2**



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి మరోసారి రాజకీయ చర్చలకు కేంద్ర బిందువుగా నిలిచింది. రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న తాజా పరిణామాలు, శాంతిభద్రతల అంశం, పాలనలో మార్పులు వంటి విషయాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు(ఝా జవీ జష్ట్రుఖఅతీఖఝఎబ ఛీఖఱఎబ) చేసిన తాజా ట్వీట్ చర్చకు దారితీసింది. వైసీపీపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. రాష్ట్ర పునర్నిర్మాణాన్ని జీర్ణించుకోలేక వైసీపీలో ఫ్రస్టేషన్ పెరిగిందని చంద్రబాబు విమర్శించారు. వైసీపీ రాజకీయాలు నేరమయ ధోరణితో నడుస్తున్నాయని, వారి పాలనలో చట్టవిరుద్ధ పాలనకు అనేక ఉదాహరణలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. జగన్ హయాంలో చట్టాన్ని పక్కనపెట్టి, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో జరిగిన అనేక అక్రమాలు, చట్టవిరుద్ధ చర్యలే దీనికి నిదర్శనమని ప్రస్తావించారు. ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ జగన్ పాలన కొనసాగిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. సీఎం చంద్రబాబు తన ట్వీట్‌లో రూల్ ఆఫ్ లా గురించి ప్రధానంగా ప్రస్తావించారు. 2024 తర్వాతే రాష్ట్రంలో నిజమైన చట్టపాలన అమలవుతోందని స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో చట్టం పేరుకే ఉండేదని అధికారమే అన్నింటికీ ఆధారంగా మారిందని విమర్శించారు. ప్రజలకు న్యాయం అందాలంటే రాజ్యాంగమే సుప్రీమ్‌గా ఉండాలని, అదే తమ ప్రభుత్వ విధానమని చంద్రబాబు స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించే అధికారం ఎవరికీ లేదని, అది ఏ పార్టీకి చెందిన వారైనా సరే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# 'ఉపాధి పని'కి డిమాండ్


**అమరావతి పల్లె వెలుగు-**

గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా నిలిచిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో తగిన ప్రాధాన్యత దక్కడం లేదు. డిమాండ్ ఆధారిత పథకంగా చెబుతున్న కేంద్ర ప్రభుత్వం ఈ పథకంలో పని కోసం నమోదు చేయించుకుని జాబ్ కార్డులు పొందిన కుటుంబాల సంఖ్య పెరుగుతున్నా బడ్జెట్ కేటాయింపులు మాత్రం పెంచడం లేదు. కొన్ని సందర్భాల్లో తగ్గించడం ఆందోళన కలిగించే అంశం. 2023-24లో దేశ వ్యాప్తంగా 14.81 కోట్ల కుటుంబాలు జాబ్ కార్డులు పొందగా, 2024-25లో ఆ సంఖ్య 16.06 కోట్లకు పెరిగింది. 2025-26లో 16.66 కోట్లకు పెరిగింది. బడ్జెట్‌లో నిధులు కేటాయింపులను పరిశీలిస్తే 2023-24లో రూ.60 వేలకోట్లు కేటాయించి రూ.88,760.50 కోట్లను ఖర్చు చేశారు. 2024-25లోనూ రూ.86 వేల కోట్లు కేటాయించి, రూ.85,834.40 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. 2025-26లోనూ రూ.86 వేలకోట్లు కేటాయించగా, సవరించి ఈ మొత్తాన్ని రూ.88 వేలకోట్లకు పెంచారు. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ఈ చట్టాన్ని రద్దు చేసి విబి జి ఆర్‌ఎంం జి పేరుతో కొత్త పథకాన్ని తీసుకొచ్చింది. ఉపాధి హామీ చట్టానికి సంబంధించి 2025 డిసెంబరు నాటికి రూ.9,439 కోట్ల వరకూ వేతన, మెటీరియల్ బకాయిలు ఉన్నాయి. ఈ మార్చి చివరికి చట్టాన్ని రద్దు చేయాలని నిర్ణయించి, బకాయిలు, ఇతర ఖర్చులు, చెల్లింపుల కోసం 2026-27 బడ్జెట్‌లో మరో రూ.30 వేలకోట్లను కేటాయించారు. విబి జి ఆర్‌ఎంం జి పథకం 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి ప్రారంభించాలని కేంద్రం నిర్ణయించడంతో ఈ పథకం అమలు కోసం రూ.95,692.31 కోట్లు కేటాయించారు. ఈ ఏడాది పని దినాలను 125 రోజులకు పెంచినా..



# రాష్ట్రానికి రేర్ ఎర్త్ కారిడార్

**పల్లె వెలుగు :**



రాష్ట్రంలో ఉన్న అరుదైన ఖనిజ సంపదను వెలికి తీయడమే లక్ష్యంగా తీర ప్రాంతానికి రేర్ ఎర్త్ కారిడార్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో ఈ విషయం తెలిపారు. మైనింగ్, ప్రాసెసింగ్, పరిశోధన, తయారీని ప్రోత్సహించడానికి ఈ కారిడార్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ తో పాటు కేరళ, తమిళనాడు, ఒరిస్సా రాష్ట్రాలకు కూడా ఈ కారిడార్‌ను కేటాయించారు. రాష్ట్ర రాజధాని అమరావతి, అనంతపురం, కర్నూలు మీదుగా హైస్పీడ్ రైల్వే కారిడార్లను కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ రైల్వే కారిడార్ అమరావతి మీదుగా వెళ్తుంది. అలాగే హైదరాబాద్-బెంగళూర్ హైస్పీడ్ రైల్వే కారిడార్ అనంతపురం, కర్నూలు మీదుగా వెళ్తుంది. అరకు, పులికాట్‌లలో పర్యాటకం అభివృద్ధి. అరకుతో పాటు పులికాట్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర మంత్రి తన ప్రసంగంలో తెలిపారు. పులికాట్ సరస్సు వెంబడి పక్షులను చూసే మార్గాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. కేంద్ర పన్నుల్లో వాటా ఇలా.. పన్ను మొత్తం (రూ.కోట్లలో) కార్పొరేషన పన్ను 18,893.64. ఆదాయపు పన్ను 22,904.77. సెంట్రల్ జిఎస్‌ట 17,603.01. కస్టమ్స్ 3,433.92. ఎక్సైజ్ డ్యూటీ 1,462.85. ఇతర పన్నులు,డ్యూటీస 63.97. మొత్తం 64,362.16 (4.217శాతం). వివిధ రాష్ట్రాలకు పన్నుల్లో వాటా ఇలా.. ఉత్తరప్రదేశ్ 2,68,910.76 (17.619 శాతం)), బీహార్ 1,51,831.80 (9.948 శాతం). మధ్యప్రదేశ్ 1,12,133.93 (7.347 శాతం) పశ్చిమ బెంగాల్ 1,10,119.27 (7.215 శాతం) మహారాష్ట్ర .98,306.06 కోట్లు 6.441 శాతం. రాజస్థాన్ 90,445.85 కోట్లు (5.926 శాతం).

# హైదరాబాద్ అనుసంధానంగా హైస్పీడ్ రైల్ కారిడార్లు

**-హైదరాబాద్ నుంచి చెన్నై, బెంగళూరు, పుణెలకు హైస్పీడ్ రైళ్లు.. 300- 320 కి.మీ.వేగం**

**-మూడు కారిడార్లు హైదరాబాద్‌తోనే అనుసంధానం**

**-పుణె-హైదరాబాద్, హైదరాబాద్-బెంగళూరు,**

**-హైదరాబాద్-చెన్నై, ముంబై-పుణె, చెన్నై-బెంగళూరు,**

**-ఢిల్లీ-వారాణసీ, వారాణసీ-సిలిగురి**

**న్యూఢిల్లీ,**



పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
సోమవారం 02-02-2026

## గుర్తు తెలియని వ్యక్తి మృతి: ఆచూకీ కోసం పోలీసుల అన్వేషణ

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



కర్నూలు నగరంలోని సి.క్యాంప్ సెంటర్ సమీపంలో గత నెలలో అపస్మారక స్థితిలో లభించిన ఓ గుర్తు తెలియని వ్యక్తి, చికిత్స పొందుతూ మృతి చెందాడు. కర్నూలు మూడవ పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జనవరి 11వ తేదీ ఉదయం 7:35 గంటలకు సి.క్యాంప్ సెంటర్ వద్ద ఒక వ్యక్తి స్పృహ లేకుండా పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. వెంటనే అంబులెన్స్ సిబ్బంది అతడిని కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుండి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సదరు వ్యక్తి, పరిస్థితి విషమించడంతో జనవరి 31 (శనివారం) ఉదయం 10:40 గంటలకు మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుని ఆనవాళ్లు: వయస్సు: సుమారు 50 నుండి 55 ఏళ్లు ఉండవచ్చు. రూపం: చామనచాయ వర్ణం, మాసిన గడ్డం కలిగి ఉన్నాడు.దుస్తులు: నలుపు చుక్కలు కలిగిన సిమెంట్ కలర్ ఫుల్ షర్ట్ ధరించి ఉన్నాడు. నడుముకు రెండు పొరల మొలతాడు ఉంది. గుర్తులు: కుడి మరియు ఎడమ వైపు బ్రెమ్ముకల వద్ద మచ్చలు ఉన్నాయి. ప్రస్తుతం మృతదేహం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో ఉంది. మృతుని ఆచూకీ తెలిసిన వారు లేదా బంధువులు ఎవరైనా ఉంటే వెంటనే కర్నూలు 3-టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ (సెల్: 9121101061) లేదా ల్యాండ్ లైన్ నంబర్ 08518-277187 కు సమాచారం అందించాలని పోలీసులు కోరుతున్నారు.

## ప్రముఖ కవి రచయిత. అభ్యుదయ రచయితల సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షుడు. ముర్తుజావలి మరణం పట్ల సిపిఐ అరసం సంతాపం

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**



నంద్యాల జిల్లా అభ్యుదయ రచయితల సంఘం. జిల్లా అధ్యక్షులు ప్రముఖ కవి రచయిత. విశ్వాంత్ర తెలుగు పండిట్. మృతుజావలి గారు అనారోగ్యం తో మరణించడం పట్ల సిపిఐ. అరసం సంతాపం తెలిపినట్టు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ అభ్యుదయ రచయితల సంఘం జిల్లా నాయకులు పి మురళీధర్.తెలిపారు. విశ్రాంత ఉపాధ్యాయులు, ప్రముఖ కవి, రచయిత మరియు అరసం (అభ్యుదయ రచయితల సంఘం) నంద్యాల జిల్లా అధ్యక్షులు ముర్తుజా కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న రాత్రి కన్ను మూశారని తెలపడానికి. ఆవేదన చెందుతూ అభ్యుదయ సాహిత్య విస్తృతి కోసం ఆయన తన శాయశక్తులా కృషి చేశారని. ఉమ్మడి కర్నూలు జిల్లా అరసం ఉపాధ్యక్షుడిగా అనేక కార్యక్రమాల రూపకల్పనలో, నిర్వహణలో ఆయన కీలక పాత్ర పోషించడం జరిగిందని అన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా లో 'కర్నూలు కవిత' సంకలనాన్ని తీసుకురావడంలో ఆయన ప్రధాన భూమిక పోషించారని నంద్యాల జిల్లాలోని సాహితీ మిత్రులతో ఎల్లప్పుడూ మమేకమవుతూ, అనేక సాహిత్య కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహిస్తూ. జన సారథి, శ్రమయే వజయతే లాంటి వ్యాసాలతో కూడిన పుస్తకాలు , కవితలతో కూడిన పలు పుస్తకాలను వెలువరించి అభ్యుదయ భావజాలాన్ని చాటారని.పద్య రచనలో విశిష్టమైన ప్రతిభ కలిగిన కవి ముర్తుజా గారు. ఆయన మృతి అభ్యుదయ సాహిత్య రంగానికి తీరని లోటు. అలుపెరగని ఆ సాహితీ కృషీవలుడికి ఘన నివాళులు అర్పిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## అంబటి వ్యాఖ్యలు సభ్య సమాజం సిగ్గుపడేలా ఉన్నాయి:ఈబీజీ గోవింద్ గౌడ్

**హోళగుంద పల్లె వెలుగు ఫిబ్రవరి 01**



సీఎం చంద్రబాబుపై పరుష పదజాలం వాడిన అంబటి రాంబాబు వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, ఆయన మాటలు సభ్యసమాజం సిగ్గుపడేలా ఉన్నాయని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీకి పెట్టుబడులు రాకుండా, అభివృద్ధి జరగకుండా ఉండేందుకే వైసీపీ నేతలు కొత్తగా జిత్తులమారి ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. సీఎం స్థానంలో ఉన్న చంద్రబాబును దూషిస్తే మిగతా వారంతా భయపడతారని వైసీపీ నేతలు భ్రమపడుతున్నారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు సీఎం చంద్రబాబు సతీమణిని నిండు అసెంబ్లీలో దూషించి వైసీపీ నేతలు పాపం మూటకట్టుకున్నారని విమర్శించారు. ఇప్పుడు సీఎం చంద్రబాబును దూషిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని, మరింత బుద్ధి చెబుతారని ఈబీజీ గోవింద్ గౌడ్ అన్నారు. అంబటి భేషరతుగా క్షమాపణ చెప్పాలని, చట్టపరమైన చర్యలకు ఆయన సిద్ధంగా ఉండాలని అన్నారు. వైసీపీ నేతలు చేస్తున్న అరాచకాల వల్ల ప్రజలు ఆ పార్టీని సమాధి చేయడం ఖాయమని అన్నారు.

ఈ కార్యక్రమశీలో మండల కో కన్వీనర్ జాకీర్, మాజి కన్వినర్ దుర్గయ్య, మర్కట్ యార్డ్ వైస్ చైర్మన్ పంపాపతి, టిడిపి రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి కే.ఎండీ. ఆదం, టీడీపీ వైసే ఎంపీపీ యరిస్వామి, దీదీ వెంకటేష్, టిడిపి మండల మైనారిటీ అధ్యక్షుడు ముల్లా మొయిన్, రామాంజీ సర్పంచ్ హేసన్, దిద్ది నాగప్ప, వెంకటేష్, ల్యాబ్ గిరి, రారవి సిద్ధ, ఇబ్బదుల్లా, ఆలం, లతీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# అంబటి రాంబాబు వ్యాఖ్యలపై భగ్గుమన్న పాణ్యం దిష్టిబొమ్మ దహనం!







**-ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన**

**-వై జంక్షన్ నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ.. కేసు నమోదుకు డిమాండ్**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారిపై వైకాపా నాయకుడు అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలు రాజకీయ దుమారాన్ని రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలకు నిరసనగా పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి, యువ నాయకుడు గౌరు జనార్ధన్ రెడ్డి నేతృత్వంలో కల్లూరు అర్బన్ 36వ వార్డు వై జంక్షన్ వద్ద టీడీపీ మరియు కూటమి శ్రేణులు భారీ ఎత్తున నిరసన చేపట్టారు. నిప్పులు చెరిగిన నేతలు దిష్టిబొమ్మ దహనం. ముఖ్యమంత్రిపై అవాకులు చవాకులు పేలితే సహించేది లేదని ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి హెచ్చరించారు. వై జంక్షన్ వద్ద అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దహనం చేసిన కార్యకర్తలు, ఆయనకు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అనంతరం వై జంక్షన్ నుండి ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అంబటి రాంబాబుపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫోర్త్ టౌన్ ఎస్సై గోపినాథ్ వారికి ఫిర్యాదు అందజేశారు. కదంతొక్కిన కూటమి శ్రేణులు. ఈ నిరసనలో రాష్ట్ర స్థాయి పదవుల్లో ఉన్న నేతలు మరియు కూటమి భాగస్వామ్య పక్షాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నాయి. ముఖ్య నేతలు: ఏపీ విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కే. పార్వతమ్మ, ఏపీ డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వర రావు యాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి. పాల్గొన్న ప్రతినిధులు: ఏపీ డైరెక్టర్లు రామాంజనేయులు, ఎస్కే శ్రీనివాస రావు, గంజాయి నాగమునిి, జవ్వాజి గంగాధర్ గౌడ్, జిల్లా కోశాధికారి పీయూ మాదన్న, మాజీ ఎంపీపీ వాకటి మాధవి. యువత & మహిళా విభాగం: తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, మహిళా నాయకురాలు రాములమ్మ, మాదేశ్, కాసాని మహేష్ గౌడ్, లోకేశ్వర రెడ్డి, నాగరాజు తదితరులు. బీజేపీ మద్దతు: బీజేపీ నాయకులు చెన్నయ్య, అంజి, కురువ ధనుంజయ తదితర కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొని సంఘీభావం తెలిపారు. డిమాండ్: రాజకీయాల్లో విమర్శలు హుందాగా ఉండాలని, వ్యక్తిగత దూషణలకు దిగితే ప్రజలే బుద్ధి చెబుతారని నేతలు మండిపడ్డారు. తక్షణమే అంబటి రాంబాబుపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# నేర ప్రవృత్తి వీడండి-ప్రశాంతంగా జీవించండి!

**-రౌడీ షీటర్లకు పోలీసుల గట్టి హెచ్చరిక**

**-జిల్లావ్యాప్తంగా కౌన్సిలింగ్ నిర్వహించిన అధికారులు**

**-ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో శాంతిభద్రతలపై ప్రత్యేక నజర్**





**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా కర్నూలు పోలీసులు రంగంలోకి దిగారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు, ఆదివారం జిల్లావ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్లు, పాత నేరస్తులు మరియు చెడు నడత కలిగిన వ్యక్తులకు పోలీసులు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. చట్టం తన పని తాను చేసుకుపోతుంది: ఈ సందర్భంగా పోలీస్ అధికారులు రౌడీ షీటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. నేర ప్రవృత్తిని వీడి సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, అటువంటి వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. నిరంతరం నిఘా ఉంటుందని, ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో మెలగాలని స్పష్టం చేశారు. ముఖ్య అంశాలు: నేర నియంత్రణే లక్ష్యం: జిల్లాలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ కౌన్సిలింగ్ చేపట్టారు. కఠిన చర్యలు: ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసులు తేల్చి చెప్పారు. పర్యవేక్షణ: రౌడీ షీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తామని, ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి ఉండాలని ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయం విడుదల చేసిన ఈ ప్రకటనతో నేరచరిత్ర కలిగిన వారిలో వణుకు మొదలైంది. శాంతియుత కర్నూలు కోసం పోలీసులు తీసుకుంటున్న ఈ చర్యల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఫిబ్రవరి 02న కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహణ

**-అర్జీలులో నమోదు చేసుకునే అవకాశం.**

**-సమాచారానికి 'మీ కోసం' కాల్ సెంటర్ 1100 వినియోగించుకోవాలి.**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ఫిబ్రవరి 02వ తేదీ సోమవారం నంద్యాల కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసల్ సిస్టమ్) కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను ప్రత్యక్షంగా సమర్పించడమే కాకుండా, ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. అర్జీల పరిష్కార స్థితిని తెలుసుకునేందుకు సంబంధిత వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని, అలాగే టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా 'మీ కోసం' కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఉదయం 9:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్‌తో పాటు జిల్లాలోని అన్ని మండల, డివిజన్ కేంద్రాలు మరియు మున్సిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా, అర్జీదారులు ముందుగా తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయాల్లోని సంబంధిత అధికారులకు అర్జీలు సమర్పించాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలను మాత్రమే జిల్లా కేంద్రంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదికకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# పిఎంకిసాన్ లబ్ధిదారుల్లో మరో రెండు లక్షల కోత

**అమరావతి పల్లె వెలుగు :**

పిఎంకిసాన్ లబ్ధిదారుల్లో మరో రెండు లక్షల కోత. తొలి కిస్తు 40.77 లక్షలు. రెండవ విడత 39.15 లక్షలు. మొత్తం అర్హు ల్లో ఇంకో 44 వేలు తగ్గుదల.ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి : సొంత భూమి కలిగిన రైతులకు పెట్టుబడి సాయం కింద మూడు కిస్తుల్లో ఏడాదికి రూ.ఆరు వేలు అందించే కేంద్ర పథకం 'పిఎంకిసాన్' లబ్ధిదారుల్లో మరో రెండు లక్షల మంది తగ్గిపోయారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో తొలి కిస్తు (ఏప్రిల్-జులై) అందిన రైతులు 40,77,379 మంది కాగా అదే ఏడాది రెండవ కిస్తు (ఆగస్టు-నవంబర్) సొమ్ము 39,15,738 మందికే జమ అయింది. నాలుగు మాసాల వ్యవధిలో 1,61,641 మంది రైతులు ప్రభుత్వం అందించే పిసరంత సాయాన్నీ కోల్పోయారు. సొంత భూమి కలిగిన రైతులకు పెట్టుబడి సాయం రెండు లక్షల మంది తగ్గిపోయారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో తొలి కిస్తు (ఏప్రిల్-జులై) మంది రైతులు ప్రభుత్వం అందించే పిసరంత సాయాన్నీ కోల్పోయారు.

# ప్రజాస్వామ్యం ఖూనీ రాక్షస పాలన సాగిస్తున్నారు!

**-అంబటి ఇంటిపై దాడి వెనుక 'పెద్దల' హస్తం: కాటసాని రామభూపాల్ రెడ్డి నిప్పులు**
**-పోలీసులు ఖాకీ డ్రెస్సులు తీసేసి పచ్చ చొక్కాలు వేసుకోండి!**
**-నందికొట్కూరులో గర్జించిన వైఎస్ఆర్సిపి శ్రేణులు.. కూటమి సర్కార్‌కు వార్నింగ్**





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి కుంటుపడిందని, కేవలం వైఎస్ఆర్సిపి నేతలే లక్ష్యంగా 'రాక్షస రాజకీయం' సాగుతోందని నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు నివాసం, పార్టీ ఆఫీసుపై జరిగిన దాడిని ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తే సహించం! ఆదివారం నందికొట్కూరు పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో కాటసాని మాట్లాడుతూ పోలీసుల తీరుపై నిప్పులు చెరిగారు. "టీడీపీ రౌడీ మూకలు కర్రలు, రాళ్లతో రోడ్లపైకి వచ్చి నగ్నంగా దాడులు చేస్తుంటే పోలీసులు గాజులు తొడుగుకున్నారా?" అని ఘాటుగా ప్రశ్నించారు. చంద్రబాబు తన 'రెడ్ బుక్' లో ఉన్న పేర్ల ప్రకారం వైఎస్ఆర్సిపి నేతలను ఇబ్బంది పెడుతున్నారని, ఇది సుపరిపాలన కాదు.. 'ఖూనీ రాజకీయం' అని మండిపడ్డారు. రానున్న రోజులు మీవి కావు గుర్తుంచుకోండి! ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మళ్ళీ ఫ్యాక్షన్ రాజకీయాలకు ప్రాణం పోస్తున్నారని, అధికారులను పావుల్లా వాడుకుంటున్నారని కాటసాని ఆరోపించారు. "అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. అన్ని రోజులు మీకే ఉండవు. రోజులు మారుతాయి.. అప్పుడు తప్పు చేసిన ప్రతి ఒక్కరికీ వడ్డీతో సహా చెల్లిస్తాం" అని కూటమి నేతలకు మరియు పోలీసులకు గట్టి హెచ్చరిక జారీ చేశారు. కదంతొక్కిన వైఎస్ఆర్సిపి అగ్రనాయకత్వం: ఈ నిరసన గళంలో కీలక నేతలు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ముఖ్య అతిథులు: ఎమ్మెల్సీ ఇషాక్ భాషా, నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి, యువనేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి. వీరంతా ఏకగ్రీవంగా మాట్లాడుతూ, వైఎస్ఆర్సిపి కార్యకర్తలపై గాని, నాయకులపై గాని చేయి వేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశం నందికొట్కూరు రాజకీయాల్లో వేడిని పెంచింది. పార్టీ కార్యాలయం వద్ద భారీగా చేరుకున్న కార్యకర్తలు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు.

# ఘనంగా శ్రీ మడివాల మాచిదేవుని జయంతి వేడుకలు

**హోళగుంద పల్లె వెలుగు ఫిబ్రవరి 01**





రజకుల కుల దైవమైన మడివాల మాచిదేవుని జయంతి వేడుకలను హోళగుంద మండల రజక సంఘం నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మండలంలోనీ శ్రీ మడివాల మాచిదేవుని ఆలయ ప్రాంగణంలో శ్రీ మడివాల మచిదేవదేవును చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం రజక సంఘం నాయకులు మాట్లాడుతూ భారతీయ పురాణాలు మడేలయ్య తన యొక్క పాపపరిహారం తీర్చుకోవటానికి సుర ముప్పది మూడు కోట్ల దేవతలు మునులు విడిచిన వస్త్రాలను 12 సంవత్సరాలు శుద్ధి చేస్తాడు. ఒక రోజున శివుడు మడేలయ్య వృత్తిని పరీక్షించేందుకు తన పులి చర్మంతోపాటు తాను కప్పుకునే బొంతను పిండ మని కోరుతాడు. ఆ బొంత 33 గజాల పొడవుతో అందులో చీర పేన్లు, నల్లులు 101 జంతువులు ఉన్నాయని వాటిని చాపకుండా పిండటం నీ తరం కాదని చెప్తాడు. అయినప్పటికీ మడేలయ్య పిండు తానని బయలుదేరుతాడు. అప్పుడు మడేలయ్య ఏనుగు మీద బొంతను వేసుకొని నీటి కోసం లోకాలన్నీ తిరిగినా కనిపించవు. ఎందుకంటే అప్పటికే పరమ శివుడు నీటిని మాయం చేస్తాడు. అప్పుడు శీతలాదేవి పరమశివుడు పెట్టిన పరీక్షను ఎలాగైనా నెగ్గాలని మన వృత్తి ధర్మాన్ని పాటించాలని మడేలయ్యతో నన్ను సంహరించి నా అవయవాలతో బొంతను పిండి పరమశివుని కోరిక తీర్చాలని కోరుతుంది. అప్పుడు మడేలయ్య శీతలా దేవి కన్నీరు పోకుండా కట్టకట్టి నీరుగాను, కనుగుడ్లు తీసి ఉడకబెట్టే కడువలుగాను, చనుబాలను పొయ్యి రాళ్ల గాను, ఆమె ఇరవై వేళ్లు కొట్టి వంటచెరకు గాను, నరములు తీసి గాలి తాళ్లుగాను, చర్మాన్ని వడ కోక గాను, రక్తం తీసి చౌడు గాను, శీతలాదేవి చొక్కను బానగాను, కదుపుల అన్నం సున్నంగాను చేసి శివుని బొంత పిండుతాడు. అలాగే అప్పుడే ఆమె పేగులను తీసి చెరువు మీద వేయగా తూటికూరగా మొలుస్తాయి. రజకులు ఇప్పటికీ తూటికూర తినకపోవడాని కి కారణంగా ఇదే అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కురుకుంద నాగరాజు,లక్ష్మణ ఎల్ఐసి, శివ ,నాగరాజు, బసవరాజు, కరెంటు మల్లికార్జున, ఎల్లప్ప, హనుమేష్, కృష్ణ, వీరేష్, రాజ, దేవరాజు, సున్నం వీరేష్, గదిలింగా, యస్వాత్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కొలను భారతీదేవి అమ్మవారికి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ప్రత్యేక పూజలు

**-భీష్మ ఏకాదశి సంధర్భముగా శ్రీ చండీ హోమం పూజల్లో బైరెడ్డి రాజశేఖరరెడ్డి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**





నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం శివపురం గ్రామ సమీపం, ప్రశాంత వాతావరణంలో, ప్రకృతి రమణియంగా, నల్లమల అరణ్యంలోని చారు ఘోషినీ నది ఒడ్డున భారతదేశం నామంతో శ్రీ కొలను భారతీదేవీగా, దేశం లోనే రెండవ చదువుల తల్లి శ్రీ సరస్వతీ దేవీగా నిత్య పూజలు అందుకుంటున్న అమ్మవారు ఇక్కడ ఉండడం మన ప్రాంతం అదృష్టమని బైరెడ్డి అన్నారు. మాఘ శుద్ధ పౌర్ణమి సందర్భంగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ కొలనుభారతీ క్షేత్రంలో ప్రతి సంవత్సరము శ్రీ కొలనుభారతి అమ్మవారి దివ్య అనుగ్రహముతో పూజ్యశ్రీ సద్గురువు శ్రీ సరస్వతి నారాయణరస్వామి ఆశీస్సులతో 67వ భీష్మ ఏకాదశి కార్యక్రమం పూజ్యశ్రీ శ్రీశ్రీశ్రీ శివయోగేంద్ర సరస్వతి వారి అమృత హస్తములతో వేదపండితులు మాడుగుల నాగేంద్ర శర్మ అర్చన బృందం విశేష పూజలు ఆదివారము చతుర్దశి (పౌర్ణమి) రోజు శ్రీ కొలనుభారతి క్షేత్రం నందు శ్రీ భీష్మ ఏకాదశి సంధర్భముగా ఉదయం 05-00 గం.లకు అమ్మవారికి మంగళ వాయిద్యములచే మేలుకొలుపు 05-30 ని.లకు పంచామృత అభిషేకము, అలంకరణ మహానివేధన కార్యక్రమము నిర్వహించారు. 07-30గం.లకు శ్రీ లక్ష్మి గణపతి హోమము, శ్రీ చండీ హోమము (సామూహిక నవచండీ హోమము 54 జంటలచే), శ్రీ మహాసరస్వతి హోమము, అనంతరము తీర్థ ప్రసాద వితరణ చేశారు. నంద్యాల జిల్లా లోని వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు, ఆర్.యస్.యస్. విశ్వహిందూ పరిషత్, భజరంగ్దల్, సమరతీసేవ ఫౌండేషన్, వాసవీ సంఘాలు, వాసవీ మహిళా సంఘాలు, భజన సంఘాలు పాల్గొన్న 67 వ భీష్మ ఏకాదశి పూజాల్లో భాగంగా నిర్వహించిన మాఘ శుద్ధ పౌర్ణమి శుభ సందర్భంగా శ్రీ చండీ హోమం లో పాల్గొనడం అదృష్టం గా భావిస్తున్నానని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లో కొత్తపల్లి టీడీపీ నాయకులు శ్రీనాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, శివారెడ్డి, మూగి. తిమ్మారెడ్డి, రామచంద్రారెడ్డి, నాగశేషులు, శివపురం మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ జడ్పీటీసీ నాగేశ్వరావు, మల్లెల పుల్లారెడ్డి, తదితరులు బైరెడ్డి వెంట పూజల్లో పాల్గొన్నారు.

# బీఈడీ పరీక్ష ఫీజుల పెంపుని వ్యతిరేకిస్తూ ఎస్ఎఫ్ఐ నిరసన

**పల్లె వెలుగు**

ఎస్వీ యూనివర్సిటీలో బీఈడీ పరీక్ష ఫీజుల పెంపుని వ్యతిరేకిస్తూ ఎస్ఎఫ్ఐ నాయకులు పరిపాలన భవనం ఎదుట ఆదివారం నిరసన నిర్వహించారు. ప్రతి సంవత్సరం 10 శాతం చొప్పున ఫీజులు పెంచి విద్యార్థులపై భారం మోపుతున్నారని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇతర యూనివర్సిటీల్లో ఫీజులు : ఏయూ రూ.1050, పద్మావతి రూ. 950, రాయలసీమ రూ.1200, ఎస్కే రూ.1300 ఉన్నాయని, ఎస్వీయూలో మాత్రం రూ.2160 వసూలు చేయడం దారుణమని విమర్శించారు. తమ అనుచరులకు, బంధువులకు అక్రమంగా ఉద్యోగాలిస్తూ వేతనాల కోసం ఎస్వీయు అధికారులు విద్యార్థుల మీద భారం మోపుతున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పరీక్ష ఫీజులు తగ్గించకపోతే తరగతులు బహిష్కరించి, రెండు రోజుల్లో భారీ ధర్నా.



# శ్రీ దేవమ్మ దేవి, ఆంజనేయ స్వామి ఆలయాల ప్రతిష్ఠాపన కరపత్రాలు విడుదల



**హోళగుంద పల్లె వెలుగు ఫిబ్రవరి 01**

మండల పరిధిలోని గజ్జహళ్ళి గ్రామంలో ఆరాధ్య దైవంగా భావించి గ్రామంలో వెలసిన గ్రామ దేవత శ్రీ దేవమ్మ దేవి వారి నూతన దేవాలయం ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు, అదేవిధంగా గ్రామంలో అభయాలనిచ్చే శ్రీ ఆంజనేయ స్వామి వారి నూతన దేవాలయ ప్రారంభోత్సవం, ధ్వజస్తంభం పునఃప్రతిష్ఠాపన మహోత్సవాలు ఈనెల 18 నుంచి 20 వరకు జరుగునున్నాయి. మహోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం శ్రీ పోతలింగేశ్వర స్వామి దేవాలయం ఆవరణంలో స్రీ పోతులింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ దేవమ్మ దేవి వారి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, శివ స్వాములు ఆధ్వర్యంలో విడుదల చేశారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నూతన దేవాలయ ప్రారంభోత్సవం, ప్రతిష్టాపన కార్యక్రమాలు ఈ నెల 18 నుండి ఫిబ్రవరి 20 వరకు జరుగునున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు శ్రీ గురు గణపతి పూజ, దేవి నంది, పుణ్యవచనం, వాస్తు, సుదర్శన, నవగ్రహ, హోమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు , రెండవ రోజు శ్రీ గణపతి పూజ, దుగ్గ హోమం, శ్రీ దేవమ్మ దేవి విగ్రహ ఊరేగింపు, పసుపు, కుంకుమ గుడి నింపు కార్యక్రమం, మరియు జలధివాస, క్షీరాధివాస, ధ్యానాదివాస, సయ్యదివాస శ్రీ సయ్యదివాస, శ్రీదేవి దీపోత్సవం, హోమాలు. మూడవరోజు మధ్యాహ్నం 12-10 గంటలకు వృషభలగ్న విగ్రహానికి పంచామృతాభిషేకం నిర్వహించి శ్రీ దేవమ్మ దేవి విగ్రహాన్ని ప్రతిష్టించి మహా మంగళహారతి ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాలతో పాటు ఆలయ దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్వహకులు తెలిపారు.

# వైసీపీ నేత అంబటి రాంబాబు సీఎం చంద్రబాబుకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

**-బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి డిమాండ్**



**పోరుమామిళ్ల ఫిబ్రవరి 1 (పల్లె వెలుగు)**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన అనుచిత, అసభ్య వ్యాఖ్యాలను బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి తీవ్రంగా ఖండించారు. గతంలో మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన వ్యక్తి స్థాయిని పూర్తిగా మరచి,సభ్య సమాజం తలదించుకునేలా రాష్ట్ర ముఖ్యమంత్రిని బూతులు తిట్టడం అత్యంత బాధాకరమన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ విభేదాలు సహజమేనని, అలాగని వ్యక్తిగత దూషణలకు వెళ్లడం రాజకీయ సంస్కృతికి మచ్చగా మారుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రిపై అంబటి రాంబాబు దిగజారుడు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. వైకాపా నేతలు అధికారంలో ఉన్నప్పుడు చేసిన తప్పిదాలు, అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలపై మాట్లాడే ధైర్యం లేక దృష్టి మళ్లించేందుకే ఇలాంటి నీచ రాజకీయాలు చేస్తున్నారన్నారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, నీచ రాజకీయాలు చేసే వారికి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. అంబటి రాంబాబు తక్షణమే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని ముఖ్యమంత్రికి, రాష్ట్ర ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# జిల్లా స్థాయి ఓపెన్ స్కేటింగ్ పోటీలలో చాగల్లు విద్యార్థులకు 21 పతకాలు

**(తూర్పు గోదావరి) :**

తణుకు స్కేటింగ్ రేంజర్స్ అకాడమీ వాళ్ళు నిర్వహించిన జిల్లా స్థాయి ఓపెన్ స్కేటింగ్ కాంపిటీషన్‌లో చాగల్లు మండలం జడ్పీహెచ్ హై స్కూల్ విద్యార్థులు జనవరి 31 వ తేదీన పాల్గని ఆయా ఎస్ గ్రూపుల్లో మొత్తం 10 బంగారు పతకాలు, రజిత పతకాలు 4, కాంస్య పతకాలు ఆరు గెలుచుకున్నారని వ్యాయామ ఉపాధ్యాయురాలు జె. విజయలక్ష్మి తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు వాసవి, జగన్ చైర్మన్ నందిని, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
సోమవారం 02-02-2026

# సోమవారం నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**-నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు నగరపాలక సంస్థలో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11:00 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిూస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నగరపాలకకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరు అవుతారని, కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖిత పూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు. ప్రతి ఫిర్యాదు స్వీకరించబడిన వెంటనే సంబంధిత అధికారులకు పంపి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర్ణయించబడతాయని ఆయన వెల్లడించారు. అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ వివరించారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రిని అవమానపరిచే వ్యాఖ్యలు సహించేది లేదు

**-ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ రంతు**

**కలసపాడు, ఫిబ్రవరి 01 (పల్లె వెలుగు)**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ సాధనకారి రంతు తెలిపారు. ప్రజల మన్ననలు పొందిన నాయకుడిపై వ్యక్తిగత దూషణలు చేయడం రాజకీయ సంస్కృతికి విరుద్ధమని ఆయన అన్నారు. రాజకీయాల్లో విమర్శలు నిర్మాణాత్మకంగా ఉండాలని, వ్యక్తిగత స్థాయికి దిగజారి మాట్లాడటం తగదని స్పష్టం చేశారు. గతంలో కూడా అసెంబ్లీ వేదికగా చంద్రబాబు కుటుంబాన్ని అవమానించిన చరిత్ర అంబటి రాంబాబుదేనని గుర్తుచేశారు. వైసీపీ చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి, ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అత్యంత హేయమని సాధనకారి రంతు మండిపడ్డారు. ప్రజలు ఇప్పటికే అలాంటి వైఖరికి గట్టి తీర్పు ఇచ్చారని, అయినా మార్పు రాకపోవడం దురదృష్టకరమని అన్నారు. ముఖ్యమంత్రి పై అసభ్యకర వ్యాఖ్యలు చేయడాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయాల్లో పరస్పర గౌరవం, విలువలు పాటించాలని.

# తారు రోడ్డుకు గుంతలు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 1 :**

అధికారుల అలసత్వం నిఘా లోపంతో పాటు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా తారు రోడ్డుకు గుంతలు ఏర్పడుతున్నాయి. కోట్లు ఖర్చు చేసిన తారు రోడ్డుకు గుంతలు పడటం ఏమిటని గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొరటమద్ది నుండి బండి ఆత్మకూరు వరకు వయా ఎర్రగుంట్ల గ్రామం మీదుగా రోడ్డు వేసేందుకు గాను ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన క్రింద గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ 370.20 లక్షల రూపాయల నిధులను కేటాయించారు. ఆరు పాయింట్ 50 కిలోమీటర్ల వరకు రహదారి పొడవునా తారు రోడ్డు వేయాలని అంచనా. 2024 మార్చి 12వ తేదీ తారు రోడ్డు పనులు ప్రారంభం కాగా 2025 మార్చి 11 నాటికి తారు రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేశారు. తారు రోడ్డు పూర్తయిన రెండు నెలలకే గుంతలు ఏర్పడ్డాయి. ఈ విషయం పత్రికలలో రావడంతో అధికారులు హడావిడిగా తారు రోడ్డు గుంతలను పూడ్చే పనులను చేపట్టారు. తిరిగి గత కొన్ని రోజుల నుండి తారు రోడ్డుపై మళ్లీ గుంతలు ఏర్పడడంతో బండి ఆత్మకూరు ఎర్రగుంట్ల గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తారు రోడ్డుపై అక్కడక్కడ చీలికలు కూడా ఏర్పడుతున్నాయని, రోడ్డు సక్రమంగా వేయకపోవడం వలన ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

## విద్యార్థులను చేర్పించి ఊరి బడిని కాపాడుకుందాం

**-సమ సమాజం లక్ష్యం ప్రభుత్వ బడులతోనే సాధ్యం**

**విజయనగరం టౌన్ : పల్లె వెలుగు:**
సమ సమాజం కోసం ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పించి ఊరి బడిని కాపాడుకుందామని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక జెడ్‌పి సమావేశం హాలులో యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి రెడ్డి మోహనరావు అధ్యక్షత ఉత్తరాంధ్ర యుటిఎఫ్ కార్యవర్గంతో జరిగిన వర్క్ షాప్‌లో వెంకటేశ్వర్లు మాట్లాడారు. సాల్ట్ ఒప్పందం రద్దు కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ బడులను కాపాడుకునేందుకు విద్యార్దులు, తల్లి తండ్రులు, ప్రజలు సహకారంతో ఉద్యమం చేపట్టాలన్నారు.

# పోలవరం ప్రాజెక్టును విస్మరించిన కేంద్ర బడ్జెట్

**-పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల ఊసే లేదు ?**
**-ఏపీ కు మొండి చెయ్యి**
**-ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు నిధులతో అప్పులు ఇస్తారా ?**
**-విదేశీ పెట్టుబడులను మరింత బార్ల తెరిసి బడ కార్పొరేట్ వ్యక్తులకు ఊడిగిం చేసే మోడీ బడ్జెట్**
**-రాయలసీమకు ప్రాజెక్టు ఇవ్వడంలో నిర్లక్ష్యం చేసిన కేంద్ర ప్రభుత్వం**
**-సిపిఐజిల్లాకార్యదర్శి -ఎన్. రంగనాయుడు**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**
2025 26 బడ్జెట్లో మొత్తం వ్యయం రూ 50, 65,345 కోట్లుగా ప్రకటించి సవరించిన అంచనాలలో అదే రూ 49,64,842 కోట్లకు తగ్గించి ఇప్పుడు మళ్లీ రూ 53,47,315 కోట్లు ఘనంగా ప్రకటించారని ఇది పేద ప్రజలను కాగితాల్లో మోసగించడమేనని సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు విమర్శించారు.
ఆదివారం ఆయన కేంద్ర బడ్జెట్ పై ఒక ప్రకటన విడుదల చేశారు. ఉభయ రాష్ట్రాలకు అతిపెద్ద బహుళార్థక జాతీయ పోలవరం ప్రాజెక్టును ఈ బడ్జెట్లో నిధులు తక్కువగా కేటాయించి పోలవరం ప్రాజెక్టుకు తీవ్ర అన్యాయం చేశారని ఎన్.రంగనాయుడు తెలిపారు. జాతీయ ప్రాజెక్టుకు త్యాగం చేసిన పోలవరం నిర్వాసితులకు నిధులు కేటాయించడంలో తీవ్ర అన్యాయం చేశారని పేర్కొన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం చంద్రబాబు అండదండలతో అధికారం లో ఉన్న ఏపీకు ప్రపంచ బ్యాంకు నుండి అప్పులతో నిధులు కేటాయించడం దారుణమన్నారు. ఏపీ గ్రామీణ రహదారులు పట్టణ మురుగు నీటిపారుదల ప్రకృతి వ్యవసాయం రహదారులు వంతెనలు అమరావతి రాజధాని కి అమరావతి సమకృత పట్టాభివృద్ధికి నిధులు కేటాయింపులు ప్రపంచ బ్యాంకు అప్పులతో కేటాయించడం సిగ్గుమాలిన చర్యని విమర్శించారు. మెడికల్ టూరిజం తదితర రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడం ఇది మరింత పేద ప్రజలకు తీవ్ర హాని చేస్తుందని వైద్య రంగాన్ని పూర్తిగా ప్రైవేటుకరణం చేయడం కోసం ఎన్నారై లను ఆహ్వానించరని,అన్నారు రాష్ట్ర విభజన సందర్భంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం రాయలసీమ పూసే ఎత్తకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శమ ని వారు విమర్శించారు. ఉపాధి హామీ పథకానికి నిధులు తక్కువగా కేటాయించాలని 125 రోజుల పని దినాలు అమలు చేస్తామంటూ 95 కోట్లు కేటాయించడం పెద్ద గొప్పగా చెప్పుకుంటున్నారని అదే నిజంగా 125



రోజులు పని ఇవ్వాలంటే కనీసం మూడు లక్షల కోట్లు కావాలని అంటే ఈ పథకాన్ని క్రమక్రమంగా రద్దు చేయడానికి మోడీ ప్రభుత్వం కంకణం కట్టుకుందని మధు పేర్కొన్నారు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కర్ణ కాకుండా కేంద్రం సొంత మైనింగ్ ప్రస్తావం లేదని మధు విమర్శించారు. చివరగా ఈ బడ్జెట్ సంక్షేమం కోసం కాకుండా కార్పొరేట్ వర్గాల ప్రయోజనం కోసమే ఇది రూపొందించిందని ఆయన తెలిపారు అందుకే అన్ని వర్గాల ప్రజలు ఈ బడ్జెట్ వ్యతిరేకంగా ఫిబ్రవరి 12 జరిగే సార్వత్రిక సమ్మెలో మన వాణి వినిపించి కేంద్ర ప్రభుత్వంకి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

# రసవత్తరంగా బండలాగుడు పోటీలు







**రుద్రవరం. పల్లె వెలుగు:**
మండల కేంద్రం రుద్రవరం సమీపంలో వెలసిన శ్రీ జంబులా పరమేశ్వరి 13వ వార్షికోత్సవ సందర్భంగా బండలాగుడు పోటీలు రసవత్తరంగా జరిగాయి. ఆదివారం ఉదయం రుద్రవరంలో వెలసిన జంబులా పరమేశ్వరి ఉత్సవ విగ్రహాన్ని గ్రామ పెద్దలు ప్రజలు ఊరేగింపుగా గ్రామ సమీపంలో ఉన్న ఆలయానికి తీసుకొని వెళ్లి అక్కడ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన బండలాగుడు పోటీలలో కర్నూలు, కడప ,నంద్యాల జిల్లాల నుంచి వచ్చిన 17 జతల వృషభములు పాల్గొనగా వీటిలో గెలుపొందిన వృషభములకు 25 వేల నుంచి రూ 4000 వరకు 6 బహుమతులను నిర్వాహకులు అందజేశారు. ఉత్సవాలలో నిర్వహించిన కోలాటం భక్తులను ఆకట్టుకుంది. ఉత్సవాలకు వచ్చిన భక్తులకు నిర్వాహకులు భోజన వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబును విమర్శించే స్థాయి అంబటికి లేదు

**-టిడిపి మండల టిడిపి అధ్యక్షురాలు ప్రత్తిపాటి ఉమామహేశ్వరి**

**పల్లె వెలుగు:**

నిరంతరం ప్రజా సంక్షేమం కోసం కష్టపడే సిఎం చంద్రబాబు నాయుడును విమర్శించే స్థాయి మాజీ మంత్రి అంబటి రాంబాబుకు లేదని వాడ్రేవుపల్లి సర్పంచ్, టిడిపి మండలఅధ్యక్షురాలు ప్రత్తిపాటి ఉమామహేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రాజకీయ విమర్శలు చేయవచ్చు కానీ వ్యక్తిగతంగా ముఖ్యమంత్రి చంద్రబాబును దూషించడం, అవమానకరంగా మాట్లాడటం అసలు సహించమన్నారు. అధికారం పోయినా అహంకారం తగ్గలేదని అంబటి రాంబాబు తన నోరును అదుపులో పెట్టుకోవాలని ఆమె కఠినంగా హెచ్చరించారు. గత ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పి 11 సీట్లకే పరిమితం చేసినా ఇంకా మార్పు రాకపోవడం విచారకరమన్నారు. వ్యవస్థలను, నాయకులను కించపరిచేలా మాట్లాడితే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఓటమిని జీర్ణించుకోలేక చేస్తున్న పిచ్చి ప్రేలాపనలు మానీ అంబటి రాంబాబు సంస్కారవంతంగా మాట్లాడడం నేర్చుకోవాలని సూచించారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు అడ్డు అదుపు లేకుండా మాట్లాడడం వల్లే పార్టీ శ్రేణులు తిరగబడే పరిస్థితి నెలకొందన్నారు ప్రభుత్వం మారినా అంబటి నోరు దురుసు పోలేదని గుర్తు చేశారు.

## మంత్రి నారాయణ విదేశీ పర్యటన

**అమరావతి : పల్లె వెలుగు:**
అధికారిక పర్యటన కోసం మంత్రి నారాయణ యూకే, ఖతార్ లలో పర్యటించనున్నారు. ఈ నెల 2,3 తేదీల్లో లండన్, 4,5 తేదీల్లో దోహాలో మంత్రి పర్యటన చేయనున్నారు. మంత్రితో పాటు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, అమరావతి గ్రోత్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఎండీ శ్రీనివాస్ వెళ్లనున్నారు. అమరావతి నిర్మాణంలో పలు ప్రాజెక్టుల అభివృద్ధికి లండన్, దోహాలో అధ్యయనానికి మంత్రి బృందం వెళ్తున్నట్లు సమాచారం. అమరావతిలో టూరిజం ప్రాజెక్టులు, రివర్ ఫ్రంట్ అభివృద్ధి, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ నిర్మాణం కోసం పలు ప్రాంతాలను మంత్రి పరిశీలించనున్నారు. అనంతరం 5న అమరావతికి మంత్రి బృందం చేరుకోనున్నారు.

## గన్నవరం మండల టిడిపిలో వర్గ విభేదాలు

**ప్రభుత్వంపైనా, పార్టీ పైనా తిరుగుబాటు చేస్తామని హెచ్చరిక**

**గన్నవరం, పల్లె వెలుగు:**
మండల అధ్యక్ష ఎన్నికలు నిర్వహించాలని కొందరు విలేకరుల సమావేశంలో మట్లాడుతున్న టిడిపి నాయకులు. పి.గన్నవరం నియోజకవర్గం పి.గన్నవరం మండలం అధ్యక్ష ఎన్నిక ఐవిఆర్ఎస్ ద్వారా నిర్వహించడం అధ్యక్షురాలుగా ప్రత్తిపాటి ఉమామహేశ్వరి ఎన్నిక కావడం జరిగిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే నెల రోజుల తర్వాత తెలుగు తమ్ముళ్లు మరలా పి.గన్నవరం మండల అధ్యక్ష పదవికి ఎన్నిక నిర్వహించాలని అధిష్టానానికి సవాల్ విసురుతున్నారు. మండల టిడిపి అధ్యక్షురాలుగా వాడ్రేవుపల్లి సర్పంచ్, సీనియర్ మహిళా నాయకురాలు ప్రత్తిపాటి ఉమామహేశ్వరుని నెల రోజులు క్రితం మండలంలోని అన్ని గ్రామ శాఖల మద్దతుతో అధిష్టానం మండల టిడిపి అధ్యక్షురాలుగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో కొందరు టిడిపి నాయకులు ఆదివారం నేతల ఆధ్వర్యంలో ఆదివారం పి.గన్నవరంలో సమావేశం నిర్వహించి మండల అధ్యక్ష పదవికి మరల ఓటింగ్ నిర్వహించాలని తమ నిర్ణయం ప్రకటించారు. ఓటింగ్ లో ఎవరు గెలిచినా అధ్యక్షునిగా ఎన్నికైన వారి ఆధ్వర్యంలో పనిచేయడానికి సిద్ధమని ప్రకటించారు. టిడిపి పార్టీ అధిష్టానం పైనా, అలాగే ప్రభుత్వం పైనా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.పి.గన్నవరంలో టిడిపి వర్గ విభేదాలు తారాస్థాయికి చేరాయి. అధిష్టానం ప్రకటించినప్పుడు మాట్లాడని ఈ నేతలు సిఎం చంద్రబాబుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఆగ్రహజ్వాలలు రగులుతున్న నేపథ్యంలో వాటిని విస్మరించారని టిడిపి సీనియరివీ నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ నేతలు కొందరు పార్టీని భ్రష్టు పట్టించే విధంగా చేస్తున్నారని అన్నారు. పి.గన్నవరం నియోజకవర్గంలో ఏడాది నుంచి వర్గ విభేదాలు సృష్టిస్తున్న నియోజకవర్గానికి చెందిన ఇద్దరు సీనియర్ నాయకులు తీరు అధిష్టానం దృష్టిలో ఉంది. ఈ నేపథ్యంలో మళ్లీ వర్గ విభేదాలు సష్టిస్తున్న ఆ ఇద్దరి నాయకుల తీరు అధిష్టానం నిశితంగా పరిశీలిస్తుంది. మళ్లీ మళ్లీ వర్గ విభేదాలు సష్టిస్తున్న వారిపై అధిష్టానం క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కొందరు సీనియర్ నాయకులు అధిష్టానానికి విన్నవిస్తున్నారు.



# అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు







**-ఒక్కరూ శాంతియుతంగా జీవించాలి**

**-ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి**

**మహానంది, పల్లె వెలుగు**

గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని,ప్రతి ఒక్కరూ శాంతియుతంగా జీవించాలని మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం మహానంది మండలం యు.బోల్లవరం గ్రామంలో కార్డన్ సెర్చ్ కార్యక్రమంలో భాగంగా రౌడీ షీటర్లు, అనుమానితులు పలు ఇళ్లల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని నాలుగు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఘర్షణకు వెళ్లకుండా ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా జీవించాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణకే కార్డెన్‌సర్చ్ నిర్వహిస్తున్నామని యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు.ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.గ్రామాల్లో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు కనపడితే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. గంజాయి, అక్రమ రవాణా వంటివి ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100,112 ను సంప్రదించాలని, లేదా నేరుగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని , సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుళ్లు రమణ, ఓబులేసు, గంగాధర్, కానిస్టేబుళ్లు హుసేని, శేఖర్, సలాం, సునిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డలో పార్వేట ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 01, పల్లె వెలుగు**

ఆళ్లగడ్డ పట్టణంలోని పలు వీధులలో అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పారువేట పల్లకి పర్యటన కొనసాగుతున్నది. ఆదివారం స్థానిక సత్రం వీధి, అమ్మవారి శాల వీధి, ఆంజనేయ స్వామి గుడి తెలుపు తదితర వీధులలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి, ప్రహ్లాద వరద స్వాములవారి పారువేట ఉత్సవాలలో భక్తులు పూలమాలలు, పండ్లు, టెంకాయలు, కర్పూరం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డాక్టర్ వెంకటసుబ్బారెడ్డి తోట తెలుపు వద్ద డాక్టర్ సారెడ్డి నరసింహారెడ్డి ఆయన సతీమణి డాక్టర్ శివ నాగేశ్వరమ్మ , ప్రముఖ ఆర్తో వైద్య నిపుణులు డాక్టర్ లక్ష్మిరెడ్డి, కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ చంద్రిక, కుటుంబ సభ్యులు స్వామివారినీ దర్శించుకున్నారు. అర్చకులు ప్రత్యేక



పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించి స్వామివారి ఆశీర్వదాం అందించారు. భక్తులకు డాక్టర్ వెంకటసుబ్బారెడ్డి తెలుపు వద్ద ఆయన కుటుంబ సభ్యులు అన్న ప్రసాదాలను పంపిణీ



చేశారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పార్వేట ఉత్సవాలతో ఆళ్లగడ్డలో ఆధ్యాత్మిక వాతావరణం కొనసాగుతుంది. ఎలాంటి అసాంఘిక సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టిబందోబస్తు నిర్వహించారు.

# దేహమే దేవాలయం-నాశనం కానిది ఆత్మ



**-హుబల్లి పీఠదిపతులు అభినవ సిద్దరూడా స్వామి..**

**కోసిగి, ఫిబ్రవరి -01 (పల్లెవేలుగు):**

మండల కేంద్రంలో ఆరోడ్డు జ్యోతి శాంతాశ్రమంలో వార్షికోత్సవం భాగంగా మూడు రోజులపాటు జరిగిన ఆధ్యాత్మిక ప్రవచనాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి, సిద్ధరూఢమఠం ఆధ్యాత్మిక శోభ నెలకొంది, అభినవ శివపుత్ర స్వాముల శిష్యులు అయినటువంటి బ్రహ్మలీల అరికెరి లక్ష్మీదేవి వీర రాజులు, గృహములో కుటుంబ సభ్యులు గురువులైనటువంటి మహానీయులు సద్గురు అభినవ సిద్దారుడ స్వామి వారికి పాదపూజ కార్యక్రమం నిర్వహించారు.అపారమైన గురుభక్తి కలిగిన శిష్యుడైన శంకర్ బాబు స్వాతి దంపతులు అభినవ



సిద్దారుడ స్వామి వారికి తులాభారం నాణేము ల తో చేశారు. కర్ణాటక రాష్ట్రం హుబ్బల్లి బీజాపూర్ మఠాల పీఠాధిపతులు మాట్లాడుతూ ఆత్మ స్వరూపం, బ్రహ్మ ఆనందం. మనిషిలోని జ్ఞానేంద్రియాలు ప్రతిదీ ఆశ కలిగిస్తుంది.సంబంధం లేని విషయాలు,బ్రహ్మం ఒక్కటే,మనల్ని మనం తెలుసు కోవడం, ఈ ప్రపంచ లో దేహమే దేవాలయం, నాశనం లేనిదే ఆత్మ, ప్రతి ఒక్కరూ నేను ఎవరిని అని ఆత్మను పరిశీలించుకోవాలి, మనిషిగా పుట్టిన తర్వాత దైవచింతన చాలా ముఖ్యమైనదన్నారు, ఆదివారం సాయంత్రం 6 గంటలకు సిద్ధారుడ మఠం నుండి రైల్వే గేటు వరకుమేళా తాళలతో, డప్పు వాయిదాలమద్య రథోత్సవం లాగారు. ఈ కార్యక్రమంలో కోలాటాలు పలువురిని ఆకట్టుకున్నాయి, విచ్చేసిన భక్తులకు ట్రస్ట్ కమిటీ





ద్వారా అన్నదానం నిర్వహించారు.శాంతాశ్రమం ట్రస్ట్ కమిటీ సభ్యులు, కుమార్ దొర, పత్రాల నరసింహులు, పూజారి అయ్యన్న గౌడ్, మూర్తి గౌడ్, కిష్టప్ప, తిరుమల, వీరారెడ్డి, తిమ్మప్ప,వెంకటరెడ్డి, శంకర్, లక్ష్మి నారాయణ, మాధవ రెడ్డి,గోవిందు, పాల్గొన్నారు.

# గ్రామస్థాయి నుంచి రైతాంగం ఉద్యమించాలి

**గుంటూరు జిల్లా ప్రతినిధి పల్లె వెలుగు**

దేశంలో వ్యవసాయ రంగంలో పెట్టుబడిదారీ విధానం తొలగిపోవాలంటే రైతులు గ్రామ స్థాయి నుంచి ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అఖిల భారత కిసాన్ సభ ఫైనాన్స్ సెక్రటరీ కృష్ణ ప్రసాద్ చెప్పారు. ఏ కె ఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాల సందర్భంగా గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఆదివారం రాత్రి కార్పొరేట్ వ్యవసాయం, రైతాంగం పై ప్రభావం అనే అంశంపై జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. పెట్టుబడిదారులు వ్యవసాయ రంగంలో వెళ్లొనుకొనిపోయారని ఏ పంట వెయ్యాలో రైతులకు వారే దిశ నిర్దేశం చేస్తున్నారని తెలిపారు. ఎక్కువ విస్తీర్ణంలో ఒకే పంట పండించడం వల్ల ధరలు తగ్గి రైతులు నష్టపోతున్నారని తెలిపారు. ఇందుకు ఉదాహరణగా గుంటూరులో గత రెండేళ్ల కాలంలో మిర్చి ధరల హెచ్చుతగ్గులే నిదర్శనం అన్నారు. అధిక ఉత్పత్తులు వస్తాయని విచ్చలవిడిగా ఎరువులు పురుగు మందులు వినియోగింప చేసి రైతులను ఆర్థికంగా నష్టపరుస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులకు మేలు చేసేందుకు వారిని చైతన్య పరిచేందుకు అఖిల భారత కిసాన్ సభ గ్రామాల వారీగా పంటల ప్రాతిపదికన రైతులతో ఫెడరేషన్లను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తుందని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేస్తూ కార్పొరేట్లకు ప్రజల సొమ్మును దోచిపెడుతుందని విమర్శించారు.




# వాకర్స్ క్లబ్ గవర్నర్ గా రామచంద్ర రెడ్డి ప్రమాణస్వీకారం





**పాణ్యం ఫిబ్రవరి 1 పల్లె వెలుగు :**

వాకర్స్ ఇంటర్నేషనల్ క్లబ్ డిస్ట్రిక్ట్(302 )గవర్నర్ గా నంద్యాల మండలం మునగాల గ్రామ మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి ఎంపికయ్యారు ఆదివారం పాణ్యం మండలం సుగాలిమెట్ట సమీపంలో ఉన్న అర్బన్ ఫామ్స్ లో వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ పి.రవి రాజు రామచంద్రారెడ్డి చే ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నంద్యాల ప్రాంతంలో వాకర్స్ అసోసియేషన్స్ సంఖ్యను పెంచడానికి కృషి చేస్తానన్నారు.ఆరోగ్యానికి నడక ఉత్తమ సాధనమని ప్రతిరోజు ఉదయం సాయంత్రం తప్పనిసరిగా నడక అలవాటుగా మార్చుకోవాలన్నారు.ఈ సందర్భంగా నంద్యాల పట్టణంలో 10 నూతన క్లబ్బులు ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ క్లబ్ సెక్రటరీ కోనేటి రవిరాజు , ఏరియా వైస్ ప్రెసిడెంట్ మురలీకృష్ణ,ఎస్పీజీ వాకర్స్ అసోసియేషన్ నంద్యాల చింతల మోహన్ రావు,డివి సుబ్బయ్య,లోకేశ్వర్ రెడ్డి, మహబూబ్ బాషా,అన్నెం శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు ,జయపాల్, లాజర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కళాశాల విద్యార్థుల శిబిరం





**పాణ్యం ఫిబ్రవరి 1 పల్లె వెలుగు :-**

మండల కేంద్రంలోని స్థానిక విజయానికేతన్ స్కూల్ నందు ఆదివారం రాష్ట్రీయ స్వయం సేవక్ కళాశాల విద్యార్థుల శిబిరం ఘనంగా నిర్వహించారు.శనివారం మధ్యాహ్నం నుంచి ప్రారంభమైన ఈ శిబిరం ఆదివారం సమావేశం తో ఘనంగా పూర్తయింది.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి 49 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి సొంత ఖర్చులతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రాంత సహకారవాహ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు నిర్దేశం చేశారు.మండల కేంద్రంలోని పురవీధుల్లో సంచలన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విజయానికేతన్ విద్యాసంస్థల అధినేత విజయ్ కుమార్ రెడ్డి, కర్నూలు విభాగ్ సంఘచాలకులు బర్రింకల నీలకంఠం, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తూరు సుబ్బరాయునికి 60 వేల వస్తువులు విరాళం

**-ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.**

**పల్లె వెలుగు పాణ్యం.**



ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసి యున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానమునకు 60 వేలు గల వస్తువులు భక్తులు ఆదివారం విరాళంగా సమర్పించినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. కోవెలకుంట్ల పట్టణము కు చెందిన వాసగిరి నిఖిలేశ్వర్ సతీమణి వాసగిరి లక్ష్మీ చందన లు దేవస్థానమునకు శానిటేషన్ నిమిత్తం హై ప్రెజర్ వాష్ మిషన్ మరియు 40 వాట్స్ ఆమ్లిఫైర్ ( మైక్ సెట్ ) 60 వేలు విలువగల వస్తువులు సమర్పించారని వారికి ఆలయ మర్యాదలతో పూజలు నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5466G1Z1
సోమవారం 02-02-2026

# కె నాగలాపురంలో నేడు టెంకాయల వేలం

**గూడూరు పల్లెవెలుగు ఫిబ్రవరి 1**



గూడూరు మండల పరిధిలోని కె నాగలాపురం శ్రీ సుంకుల పరమేశ్వరి దేవి దేవస్థానం ఆవరణలో సోమవారం టెంకాయల వేలం పాటలను నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరాది కాలానికి గాను ప్రతి సంవత్సరం దేవస్థానం ఆధ్వర్యంలో టెంకాయలు, పూలు,నిమ్మకాయల అమ్మకాల కొరకు వేలంపాటలను నిర్వహిస్తున్నామన్నారు ఈ నెల మూడవ తేదీతో టెంకాయల వేలం పాటదారుని గడువు ముగుస్తుందన్న సోమవారం టెంకాయల వేలంపాటతోపాటు పూలు నిమ్మకాయలు అమ్ముకుంటకు వేలంపాటను నిర్వహిస్తున్నామన్నారు టెంకాయల వేలం పాటలు పాల్గొనేవారు 20000 డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని అలాగే పూలు నిమ్మకాయల అమ్ముకొనుటకు 10,000 డిపాజిట్ చెల్లించి పాతదారులు హాజరు కావాలన్నారు టెంకాయలు పూలు నిమ్మకాయల అమ్ముట కొరకు చేపట్టిన వేలంపాటలో ఎక్కువ మొత్తంలో పాడిన వారికి ఒక సంవత్సరం పాటు గుడి ముందు ఆయా వస్తు సామాగ్రిని అమ్ముకునే అవకాశం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు ఈ వేలం పాటను సోమవారం ఉదయం 10 గంటలకు గ్రామ పెద్దలు ప్రజలు పోలీస్ శాఖ సమక్షంలో నిర్వహించనున్నట్లు ఈవో రాధాకృష్ణ తెలిపారు.

# ట్రాఫిక్ నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలి

**-ఆదోనిలో పాత బ్రిడ్జి వద్ద డివైడర్ తొలగించాలి**

**-ప్రధాన కూడళ్లలో మరికొన్ని ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి**

**-మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్**

**ఆదోని (పల్లె వెలుగు):**



ట్రాఫిక్ నియంత్రణ కోసం పాత బుజ్జి దగ్గర డివైడర్ను తొలగించి శ్రీనివాస భవన్ వద్ద మరియు బంగారు బజారు, దాదా సోడ షాపు వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని అధికారులను మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నూర్ అహమ్మద్ డిమాండ్ చేశారు. భీమాస్ మరియు కంట్రోల్ రూం వద్ద సిగ్నల్స్ వల్ల సమయం వృధా తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదు కాబట్టి ఈ రెండు చోట్ల సిగ్నల్స్ తొలగించాలని నూర్ విజ్ఞప్తి చేశారు. ఆదోనిలో ట్రాఫిక్ సిగ్నల్స్ వల్ల ట్రాఫిక్ సమస్యలు తీరవు, మాస్టర్ ప్లాన్ అమలు చేసి రోడ్ల విస్తరణ చేపడితే మాత్రమే ట్రాఫిక్ సమస్య తగ్గుతుంది అని నూర్ అహమ్మద్ అన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారం పేరిట ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్ ను రిపేరు చేయకుండా తొలగించి ముప్పై ఆరు లక్షల రూపాయలతో కొత్త సిగ్నల్స్ ఏర్పాటు చేయడం ఇందులో అవినీతి జరిగిందనే అనుమానాలు కలుగుతున్నాయి. కావున ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి గారు, ఉన్నతాధికారులు విచారణ జరిపించి నిజానిజాలు తేల్చాలని నూర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యం హెచ్ పి సమితి నాయకులు షకీల్, విద్యార్థి సంఘాల నాయకులు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# బలవంతపు భూసేకరణ ఆపండి

**గుంటూరు జిల్లా ప్రతినిధి :**




పీడీ చట్టంతో అక్రమంగా నిర్బంధించిన అప్పలరాజుని విడుదల చేయాలి. అఖిల భారత కిసాన్ సభ డిమాండ్రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టుల కింద జరుగుతున్న బలవంతపు భూసేకరణ ఆపాలని ఆదివారం ముగింపు సభలో అఖిల భారత కిసాన్ కౌన్సిల్ సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గుంటూరులో నాలుగు రోజులు పాటు జరిగిన కిసాన్ సభ ఈ మేరకు తీర్మానాన్ని ఆమోదించింది. పీడీ చట్టం కింద నిర్బంధించిన అనకాపల్లి జిల్లా రైతు సంఘం జిల్లా నాయకుడు అప్పలరాజును తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మహాసభ తీర్మానించినట్లు అఖిల భారత కిసాన్ సభ అధ్యక్షులు అశోక్ ధావలే, ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ తెలిపారు. సమావేశం తీర్మానాలను ఆదివారం వారు మీడియాకు విడుదల చేశారు. టిడిపి, ఎన్డిఎ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో విచ్చలవిడిగా రైతుల భూములను బలవంతంగా సేకరించటం తగదన్నారు. 2013 చట్టానికి తూట్లు పొడుస్తూ 2014 -19 మధ్య రాష్ట్రంలో టిడిపి, బిజెపి అధికారంలో ఉన్నప్పుడే కేంద్ర ప్రభుత్వ సలహాతో 2013 చట్టానికి సవరణలు చేసిందని గుర్తు చేశారు.బహుళ పంటలు పండే వ్యవసాయ భూములను భూ సేకరణ నుండి వ్యవసాయ భూములను సేకరించాలని 2013 చట్టం స్పష్టంగా చెబుతున్నా అందుకు భిన్నంగా కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాలే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోన్న టిడిపి, బిజెపి, జనసేన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో బలవంతంగా భూములను సేకరిస్తోందన్నారు.

# గూడూరు పట్టణ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం




**గూడూరు పల్లెవెలుగు ఫిబ్రవరి 1**

ఆదివారం గూడూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ గూడూరు పట్టణ అధ్యక్షులు బండి రాజు కాంగ్రెస్ పార్టీ గూడూరు పట్టణ ప్రధాన కార్యదర్శి అలహన్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ కోడుమూరు నియోజకవర్గ ఇన్చార్జి అనంతరత్నమ్ మాదిగ ఓబీసీ చైర్మన్ సాంబశివుడు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అనంతరత్నం సాంబశివుడు మాట్లాడుతూ ఫిబ్రవరి 17/02/2026 తారీఖున ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర ఈనెల రెండో తారీఖున అనగా నేడు అనంతపురంలో ప్రారంభిస్తారు ఇందులో భాగంగా గూడూరు పట్టణానికి ఈనెల 17వ తారీఖున ఉదయం 9గంటలకు విచ్చేయుచున్నది ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని మరియు ఈనాటి బిజెపి ప్రభుత్వం మోడీ మహాత్మా గ్రామీణ ఉపాధి హామీ తలకాన్ని కీ మహాత్మా గాంధీ పేరు తీసేసి జి జి రామ్ జి అనే పేరును పెట్టారు మహాత్మా గాంధీ పేరు తొలగించరు ఇది నీ జాతి నీచమైన పని అని ప్రతి ఒక్కరు అనుకుంటున్నారు దీనికన్నా ఘోరమైన ఇంకొక పని బిజెపి ప్రభుత్వం తలపెట్టింది అది ఏమిటంటే ఇంతకుముందు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 90 శాతం నిధులు ఇచ్చేది రాష్ట్ర ప్రభుత్వాలు 10 శాతం ఖర్చులు భరించేటివి ఇప్పుడు బిజెపి కేంద్ర ప్రభుత్వం 60 శాతం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం ఖర్చులు భరించాలని చట్టం తీసుకొచ్చింది కొన్ని పేద రాష్ట్రాలు 40 శాతం ఖర్చులు భరించలేక ఈ పథకాన్ని మూసివేస్తుంది బిజెపి ప్లానే ఇది మహాత్మా గాంధీ పేరు మీద ఉన్నటువంటి ఈ పథకం మంచిగా నడపాల్సింది పోయి గ్రామీణ పేద కార్మికుల కర్షకుల కడుపు కొట్టే విధంగా బిజెపి పార్టీ ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నది కనుక బిజెపి కబంధహస్తాల నుండి ఈ దేశాన్ని ఈ దేశ ప్రజలను రక్షించుకోవాలంటే అందరం కలిసికట్టుగా పోరాడుదాం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని వచ్చి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం రండి కదలి రండి కాంగ్రెస్ పార్టీ పిలుస్తుంది కలిసి పోరాడుదాం మన దేశాన్ని రక్షించుకుందాం మోడీ అ టావో దేశ్ కు బచావో అని మాట్లాడారు ఈ కార్యక్రమంలో జె రమేష్ పోల కళ్ళు మారెప్పదండు శేషు బొజుగు ఏసేపు మల్లాపు సాంసోన్ శ్రీను బండారి సురేంద్ర మల్లాపు బాబు మొదలగువారు పాల్గొన్నారు.

# మహానందిలో అలరించిన కోలాట నృత్యాలు

**మహానంది, పల్లె వెలుగు**



మహానంది పుణ్యక్షేత్రంలో మాఘమాసం పౌర్ణమిని పురస్కరించుకొని మహిళలు చేసిన కోలాట నృత్యా ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. ఆదివారం మార్కాపురం జిల్లా కొనకమిట్ల మండలానికి చెందిన నటరాజ సేవ కోలాటం బృందం క్షేత్రంలో పలు భక్తి పాటలకు నృత్య ప్రదర్శనలు చేశారు. స్వామి అమ్మవార్ల దర్శనార్థం వచ్చిన భక్తులు, గ్రామస్తులు కోలాట ప్రదర్శనలను తిలకించారు.

# మూడవ పట్టణ పోలీస్ స్టేషన్లో అంబటి రాంబాబు పై కేసు నమోదు







**-ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు అంబటి రాంబాబు పై ఆదోనిలో పోలీసులకు ఫిర్యాదు.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయ నారా చంద్రబాబు నాయుడు పై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అసభ్యకరమైన, అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆదోనిలో తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా గర్జించారు.ఆదోని మాజీ శాసనసభ్యులు, ఆదోని టిడిపి ఇన్చార్జ్ కొంక మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించబడింది.ఆదోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో అంబటి రాంబాబుపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో అధికారికంగా ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతూ"రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, విదేశీ పెట్టుబడులను ఆకర్షిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై విషప్రచారం చేయడం అంబటి రాంబాబు అహంకారానికి నిదర్శనం. పవిత్రమైన తిరుమల లడ్డు కల్తీ అంశంపై సమాధానం చెప్పలేక, తన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు సీఎం పై,వారి కుటుంబ సభ్యులపై నీచ వ్యాఖ్యలు చేయడం దుర్మార్గం.ఇలాంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు:ఆదోని టౌన్ టీడీపీ అధ్యక్షుడు తిమ్మప్ప, మండల అధ్యక్షుడు శివప్ప, మారుతి నాయుడు, రంగస్వామి నాయుడు,కర్నూల్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ వైస్ ప్రెసిడెంట్లు రంగన్న, బసవరాజు,బాబు నాయుడు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి,ఆదోని మండల ప్రధాన కార్యదర్శి రంగన్న,1వ వార్డ్ వెంకటేష్, కర్నూల్ పార్లమెంట్ టీడీపీ స్పోర్ట్స్ పర్సన్ అంజనమ్మ,పార్లమెంట్ పార్టీ కార్యదర్శి వీరేష్, మమ్మద్, జయరాం, లక్ష్మీనారాయణ, వీరారెడ్డి,అయ్యన్న,ఎక్స్ కౌన్సిలర్ బాలాజీ,సుబ్బు, వెంకన్న, నాగేందర్ రెడ్డి, తిరుమలేష్,శివ తదితర ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆదోనిలో ఘనంగా శ్రీ మడివాళ మాచయ్యస్వామి జయంతి

**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీడీపీ నాయకులు ఉమాపతి నాయుడు.**

**ఆదోని (పల్లె వెలుగు):**





ఈరోజు ఆదోనిలో శ్రీ మడివాళ మాచయ్యస్వామి జయంతి మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఉత్సవ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఉమాపతి నాయుడు పాల్గొన్నారు.ఘన స్వాగతం ఆంధ్రప్రదేశ్ రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి సావిత్రి, రజక సంఘం ప్రెసిడెంట్ శ్రీ జి. సతీష్ కుమార్ ఉమాపతి నాయుడు అన్న శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు.అన్నదాన సేవ అనంతరం ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో పాల్గొన్న ఉమాపతి నాయుడు, స్వయంగా భక్తులకు వడ్డన చేసి తన సేవాభావాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు రంగస్వామి నాయుడు, మారుతి నాయుడు, టౌన్ అధ్యక్షులు తిమ్మప్ప, రంగన్న, కిష్టప్ప, లక్ష్మీనారాయణ, మోహన్, బసాపురం వెంకటేష్ చౌదరి, ఈ కార్యక్రమంలో రజక సంఘ పెద్దలు శ్రీమతి సావిత్రి (చైర్మన్, ఏపీ రజక వెల్ఫేర్ కార్పొరేషన్) జి. సతీష్ కుమార్ (రజక సంఘం ప్రెసిడెంట్)బెల్దర్ నాగప్ప (రజక సంఘం జనరల్ సెక్రెటరీ)బేరి నాగరాజు (రజక సంఘం ట్రెజరర్)మరియు గోవిందప్ప సార్, బేరి ఈరన్న, పెద్ద రామన్న, చిన్న నాగప్ప, ఏడకి నాగరాజ్, అడవి నాగా, మహేష్, రంజిత్, వాట్ రవి, కుంట ఈరన్న, రాజన్న, వన్నప్ప, శివ కొరియర్ వీరేష్, రంగన్న, రవి, నందు, శేఖర్, వంకాయ రమేష్ తదితర నాయకులు, రజక సంఘం సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుంటూరులో జరిగిన ఘటనలను తీవ్రంగా ఖండిస్తున్నాం : సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ

**విజయవాడ పల్లె వెలుగు:**

శనివారం గుంటూరులో జరిగిన ఘటనలను సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. దీనికి సంబంధించి ఆదివారం శ్రీనివాసరావు ఓ ప్రకటనను విడుదల చేశారు. రాష్ట్ర ప్రజల సమస్యలను పక్కదారి పట్టించి, వాతావరణాన్ని కలుషితం చేస్తున్న ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికార తెలుగుదేశం, ప్రతిపక్ష వైసిపి లపై ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై వైసిపి నాయకులు అంబటి రాంబాబు అభ్యంతరకరమైన భాషలో అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని సిపిఐ(యం) ఖండిస్తున్నదన్నారు. ఈ భాష రాజకీయ వాతావరణాన్ని కలుషితం చేస్తుందని చెప్పారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతుందన్నారు. దీనిపై వైసిపి ప్రజలకు బాధ్యతాయుతంగా వివరణ ఇచ్చుకోవాలి అని అన్నారు. ఈ ఘటన ఆసరా చేసుకుని టిడిపి వారు రాంబాబు ఇంటిపై దాడి చేయడాన్ని కూడా సిపిఐ(యం) ఖండిస్తున్నదన్నారు. భౌతిక దాడులతో ప్రజలు భయభ్రాంతులకు గురవడమే కాదు దీనివల్ల సమస్య పరిష్కారం కాకపోగా చట్టబద్ద పాలనకు విఘాతం కలుగుతుందనీ, దీనికి టిడిపి ప్రభుత్వం బాధ్యత వహించాలని చెప్పారు. ఈ ఘర్షణకు కారణమైన తిరుమల లడ్డు వివాదంపై సిట్ నివేదిక వెల్లడి కాకుండానే వివిధ కథనాలు ఎవరికి తోచిన విధంగా వారు ప్రచారం చేసుకుంటూ ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. సిట్ నివేదికను బహిరంగ పరిచి, వాస్తవాలు వెల్లడించాలని ప్రభుత్వాన్ని వి.శ్రీనివాసరావు కోరారు.

# చేనేతల మహాసభ జయప్రదం చేనేతలకు బుట్టా కుటుంబం అండగా







-బుట్టా శివ నీలకంఠ

**ఎమ్మిగనూరు, పల్లె వెలుగు ఫిబ్రవరి 1**

ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో ఘనంగా చేనేతల మహాసభలు నిర్వహించబడ్డాయి. పట్టణం, పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో చేనేత కార్మికులు హాజరై, తమ సమస్యలపై అవగాహన పొందుతూ, భవిష్యత్తులో ఐక్యంగా ముందడుగు వేయాలని స్పష్టంగా వ్యక్తం చేశారు. సభా నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఈ మహాసభలో బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన ప్రసంగంలో చేనేతల జీవన పరిస్థితులు, ఎదుర్కొంటున్న సమస్యలు, భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యాచరణ, చేనేతలకు భరోసా, మరియు చేనేత వృత్తి పరిరక్షణపై విపులంగా, సవివరంగా వివరించారు. వ్యవసాయం తర్వాత రెండవ అత్యంత ముఖ్య రంగంగా ఉన్న చేనేత రంగంలో కార్మికులు ఆకలి, అప్పులు, ఆర్థిక భారం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు, పవర్లు, రాయితీలు చేనేతలను ప్రోత్సహించలేదని ఆయన స్పష్టంగా చెప్పారు. అలాగే, భవిష్యత్తులో చేనేతలకు ఉపాధి, ఆర్థిక భరోసా, సామాజిక రక్షణ కల్పించే అనేక కార్యక్రమాలు బుట్టా ఫౌండేషన్ ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు. చేనేతలకు చేయూతనిచ్చే విధంగా స్థిరమైన కార్యాచరణ రూపొందించినట్లు, చేనేతలు తయారు చేసే వస్త్రాలనున్ూా యాప్ ద్వారా ఆన్‌లైన్ విక్రయ వేదిక ద్వారా నేరుగా వినియోగదారులకు అందించడం జరుగుతుందని వివరించారు. బ్నూా యాప్ ద్వారా మధ్యవర్తులు లేకుండా చేనేతలకు న్యాయమైన ధరలు లభించడం, వారి ఆదాయాన్ని పెంపొందించడం ప్రధాన లక్ష్యం అని ఆయన తెలిపారు. భవిష్యత్తులో కూడా బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేనేతలకు ఉపాధి, ఆర్థిక భరోసా, సామాజిక రక్షణ కల్పించే అనేక కార్యక్రమాలను చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ఇటీవల చోటుచేసుకున్న విషాద ఘటనను ప్రస్తావించారు. యువరాజు అనే చేనేత కార్మికుడు అప్పుల భారంతో ఆత్మహత్య చేసుకోవడం ఆయనకు తీవ్ర ఆవేదన కలిగించిందని తెలిపారు. ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కాదని, అలాంటి చర్యల వల్ల ఆ కుటుంబంలోని భార్య, ముగ్గురు పిల్లలు జీవితాంతం లోటంతో అనాథలుగా మిగిలిపోతారని హెచ్చరించారు. ఏ చేనేత కార్మికుడు ఇలాంటి వైపు వెళ్లకూడదని, సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సభలో మున్సిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్ కూడా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, ఎమ్మిగనూరు పట్టణంలోని చేనేతలు కష్టపడి జీవనం సాగిస్తున్నారని, కానీ కొంతమంది కబ్జాకోరులు చేనేత స్థలాలను అక్రమంగా ఆక్రమించటం వల్ల సమస్యలు మరింత పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతల్లో ఐక్యత లోపించడం సమస్యలకు ప్రధాన కారణమని, ఐక్యంగా ఉంటే ఎవరు వారిని సవాలు చేయలేరని స్పష్టం చేశారు. పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, జిల్లా చేనేత అధ్యక్షులు ఎం.కె. శివప్రసాద్, నియోజకవర్గ చేనేత అధ్యక్షులు మీసాల బండ శివ నీలకంఠ ప్రసంగిస్తూ, చేనేతల సమస్యలను పార్లమెంట్ సాక్షిగా వినిపించిన బుట్టా రేణుక ని గుర్తించాల్సిన అవసరాన్ని వివరించారు. ఆమె సమస్యలను తన సమస్యలుగా భావించి, పరిష్కారానికి ముందుండే నాయకురాలిగా ఉన్నారని గుర్తుచేశారు. ఐక్యతతో ముందడుగు వేయడం, భవిష్యత్తులో వృత్తి పరిరక్షణ, ఉపాధి, ఆర్థిక భరోసా కోసం బలంగా ముందడుగు వేయడం, మరియు రాబోయే ఎన్నికల్లో బుట్టా రేణుకమ్మ ని గెలిపించుకోవడం. ప్రతి కష్ట సమయంలో బుట్టా రేణుకమ్మ చేనేతలకు అండగా ఉంటారని స్పష్టం చేశారు. ఈ మహాసభ ద్వారా చేనేతల సమస్యలపై అవగాహన పెంపు, భవిష్యత్తులో చేనేతలకు సహాయం చేయడం, వృత్తి పరిరక్షణ, భవిష్యత్తులో ఐక్యతతో ముందడుగు వేయడం వంటి లక్ష్యాలు విజయవంతంగా సాధించబడ్డాయి. కార్యక్రమం శాంతియుతంగా, క్రమబద్ధంగా ముగియడంతో నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జిల్లా కార్యవర్గ సభ్యులు కోరిశెట్టి మధుబాబు , పట్టణ కార్యదర్శి జెరుబండి రఘువీర , 15వ వార్డు ఇంచార్జ్ సయ్యాద ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబటి రాంబాబు వ్యాఖ్యలను ఖండిస్తూ టీడీపీ నాయుడు నిరసన దిష్టిబొమ్మ దహనం







**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 1**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గౌ. డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్టణంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ, వైసీపీ నేత అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై అసభ్య పదజాలంతో దూషించడం సరికాదని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నాయకులు బూతుల రాజకీయాలకు మాత్రమే పరిమితమయ్యారని, అధికారాన్ని కోల్పోయిన తర్వాత కూడా అదే తీరును కొనసాగిస్తూ తమ రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకు వ్యక్తిత్వ హనికి పాల్పడుతూ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి హెచ్చరించారు. అంబటి రాంబాబు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, ఎమ్మిగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టణ మరియు రూరల్ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కుర్నీ కార్పొరేషన్ చైర్మన్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, ఏఎంసీ చైర్మన్, పీఏసీఎస్ సభ్యులు, టీడీపీ పార్లమెంట్ నాయకులు, మండల, పట్టణ, వార్డు, గ్రామ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సహనాన్ని పరీక్షించవద్దు: పెండింగ్ అక్రిడిటేషన్లపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి!

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ల విషయంలో ప్రభుత్వం అవలంబిస్తున్న తాత్సారంపై యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం నిప్పులు చెరిగింది. అక్రిడిటేషన్ల ప్రక్రియలో నెలకొన్న గందరగోళాన్ని వెంటనే తొలగించి, పెండింగ్‌లో ఉన్న కార్డులను తక్షణమే మంజూరు చేయాలని ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కర్నూలులో గిలిగిత్త విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఖజేఖీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ వైఖరిపై విమర్శల బాణాలు: గడువు ముగిసినా స్పందన ఏది?: జనవరి 31తో అక్రిడిటేషన్ల గడువు ముగిసినప్పటికీ, తదుపరి చర్యలపై ప్రభుత్వం మౌనం వహించడం జర్నలిస్టుల పట్ల ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. జర్నలిస్టుల ఆర్థిక భారం: కార్డుల జాప్యం వల్ల క్షేత్రస్థాయిలో పనిచేసే జర్నలిస్టులు ప్రయాణ చార్జీలు భరించలేక ఆర్థికంగా కుంగిపోతున్నారని, ప్రభుత్వం వారి పొట్ట కొట్టవద్దని హెచ్చరించారు. వివక్ష తగదు: కొన్ని సంస్థల అక్రిడిటేషన్లను కావాలనే నిలిపివేయడం వల్ల గ్రామీణ మరియు జిల్లా స్థాయి విలేకరులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ వివక్షను సహించేది లేదని స్పష్టం చేశారు. "జర్నలిస్టుల కలం సామాజిక చైతన్యం కోసం పనిచేస్తుంది. కానీ నేడు అదే జర్నలిస్టుల బతుకులు దుర్భరంగా మారడం శోచనీయం. ప్రభుత్వం వెంటనే స్పందించి పాత కార్డులను రెన్యూవల్ చేయడమో లేదా కొత్త కార్డులు ఇవ్వడమో తేల్చాలి. లేదంటే జర్నలిస్టుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుంది."
నీలం సత్యనారాయణ, వ్యవస్థాపక అధ్యక్షులు, సేవా దృక్పథమే ఊపిరి: కర్నూలు జిల్లా కమిటీ కేవలం సమస్యల పరిష్కారానికే పరిమితం కాకుండా, సామాజిక



బాధ్యతతో పనిచేయడం అభినందనీయమని సత్యనారాయణ కొనియాడారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన వార్షికోత్సవ సభను విజయవంతం చేసిన నాయకులను, సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు: ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి యు.రాజశేఖర్, నగర అధ్యక్షులు పి.నాగేంద్రుడు, ఉపాధ్యక్షులు వారణాసి ప్రసాద్, నాయకులు వి.విజయ్ కుమార్, వై.వెంకటేశ్వర రెడ్డి, వర ప్రసాద్, రవిశంకర్ గౌడ్, ఎన్.కె.మధు, వజ్రరాజు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు పట్టణ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం



**గూడూరు పల్లెవెలుగు ఫిబ్రవరి 1**

ఆదివారం గూడూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ గూడూరు పట్టణ అధ్యక్షులు బండి రాజు కాంగ్రెస్ పార్టీ గూడూరు పట్టణ ప్రధాన కార్యదర్శి అలహన్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ కోడుమూరు నియోజకవర్గ ఇన్చార్జి అనంతరత్నమ్ మాదిగ ఓబీసీ చైర్మన్ సాంబశివుడు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అనంతరత్నం సాంబశివుడు మాట్లాడుతూ ఫిబ్రవరి 17/02/2026 తారీఖున ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర ఈనెల రెండో తారీఖున అనగా నేడు అనంతపురంలో ప్రారంభిస్తారు ఇందులో భాగంగా గూడూరు పట్టణానికి ఈనెల 17వ తారీఖున ఉదయం 9గంటలకు విచ్చేయుచున్నది ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని మరియు ఈనాటి బిజెపి ప్రభుత్వం మోడీ మహాత్మా గ్రామీణ ఉపాధి హామీ తలకాన్ని కీ మహాత్మా గాంధీ పేరు తీసేసి జి జి రామ్ జి అనే పేరును పెట్టారు మహాత్మా గాంధీ పేరు తొలగించరు ఇది నీ జాతి నీచమైన పని అని ప్రతి ఒక్కరు అనుకుంటున్నారు దీనికన్నా ఘోరమైన ఇంకొక పని బిజెపి ప్రభుత్వం తలపెట్టింది అది ఏమిటంటే ఇంతకుముందు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 90 శాతం నిధులు ఇచ్చేది రాష్ట్ర ప్రభుత్వాలు 10 శాతం ఖర్చులు భరించేటివి ఇప్పుడు బిజెపి కేంద్ర ప్రభుత్వం 60 శాతం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం ఖర్చులు భరించాలని చట్టం తీసుకొచ్చింది కొన్ని పేద రాష్ట్రాలు 40 శాతం ఖర్చులు భరించలేక ఈ పథకాన్ని మూసివేస్తుంది బిజెపి ప్లానే ఇది మహాత్మా గాంధీ పేరు మీద ఉన్నటువంటి ఈ పథకం మంచిగా నడపాల్సింది పోయి గ్రామీణ పేద కార్మికుల కర్షకుల కడుపు కొట్టే విధంగా బిజెపి పార్టీ ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నది కనుక బిజెపి కబంధహస్తాల నుండి ఈ దేశాన్ని ఈ దేశ ప్రజలను రక్షించుకోవాలంటే అందరం కలిసికట్టుగా పోరాడుదాం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని వచ్చి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం రండి కదలి రండి కాంగ్రెస్ పార్టీ పిలుస్తుంది కలిసి పోరాడుదాం మన దేశాన్ని రక్షించుకుందాం మోడీ అ టావో దేశ్ కు బచావో అని మాట్లాడారు ఈ కార్యక్రమంలో జె రమేష్ పోల కళ్ళు మారెప్పదండు శేషు బొజుగు ఏసేపు మల్లాపు సాంసోన్ శ్రీను బండారి సురేంద్ర మల్లాపు బాబు మొదలగువారు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మీద అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై టీడీపీ అధ్యక్షులు ఖాసీంవలి మండిపాటు

**నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 1**



రాజకీయాల్లో హుందాగా నడుచుకోవాలని, విమర్శలు ఎప్పటికీ విధానాలపైనే ఉండాలి కానీ వ్యక్తిగతంగా ఉండకూడదని నందవరం మండల టీడీపీ అధ్యక్షులు ఖాసీంవలి అన్నారు. ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు అయన ఆదివారం మాట్లాడుతూ... అంబటి రాంబాబు వ్యాఖ్యలను ఖండిస్తున్నామని తెలిపారు. వైసీపీ నాయకులు ఇంకా ఆటవిక రాజ్యాన్ని నమ్ముకొని అదే భ్రమల్లో విహరిస్తున్నారని మండిపడ్డారు. అంబటి రాంబాబు వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా, సిగ్గుపడేలా ఉన్నాయని, ఆయన వ్యాఖ్యలతో వైసీపీ నాయకులు, కార్యకర్తలు సిగ్గుపడాలన్నారు. రాజకీయాలు, రాజకీయ నేతల మీద ఓ గౌరవం, మర్యాద ఉంటుంది. కానీ మీరు చేసే వికృత చేష్టలు, మాటలతో రాజకీయ నాయకులంటే రౌడీ వెధవలనే గుర్తింపు వస్తోందన్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని, సీఎంగా నాలుగుసార్లు పనిచేసిన వ్యక్తిని, సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న మనిషిని.. మీరు అన్న మాటలను ఎవరూ కూడా సహించరని ఆగ్రహం వ్యక్తం చేశారు. నోరుంది కదా అని అంబటి రాంబాబు అరుస్తూ ఉంటే ఎవరూ చూస్తూ ఊరుకోరన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు మార్చుకోవాలని అన్నారు.

# ఎవరైనా రోడ్లపైన గుంపులు గుంపుగా ఉంటే వారి పైన కేసు నమోదు చేస్తా

-నందవరం ఎస్సై తిమ్మారెడ్డి

**నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 1**



కర్నూలు ఎస్పీ ఉత్తర్వుల మేరకు మరియు ఎమ్మిగనూరు డిఎస్పి ఆదేశాల మేరకు నందవరం ఎస్ఐ తిమ్మారెడ్డి మాట్లాడుతూ నందవరం మండలంలో మాచాపురం గ్రామంలో సందర్శించి అక్కడ ప్రజలతో మీటింగ్ పెట్టుకుని వారికి ఉమెన్ సేఫ్టీ, రోడ్ సేఫ్టీ మరియు సైబర్ క్రైమ్ అవేర్నెస్ గురించి తెలపడం జరిగింది. ముఖ్యంగా మహిళలపై జరిగే నేరాలు గురించి మహిళా భద్రత గురించి వారి కోసం ప్రత్యేకంగా ఉన్న చట్టాల గురించి అవగాహన కల్పించి, మహిళల భద్రత పట్ల అవగాహన కల్పించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని మరియు దొంగతనాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.

## బోగారంలోనిపచ్చని చెట్లపై గొడ్డలి వేటు

**కీసర పల్లె వెలుగు దినపత్రిక. ఫిబ్రవరి 1:**



వాల్టా చట్టానికి అక్రమార్కులు ఎక్కడికక్కడ తూట్లు పొడుస్తున్నా అధికార యంత్రాంగం తమకేమి తెలియదన్నట్లు వ్యవహరిస్తుంది. కీసర సర్కిల్ పరిధిలోని బోగారంలోని రోడ్డు పక్కన ఉన్న పచ్చని చెట్లను తమ వ్యాపారానికి అడ్డొస్తున్నాయని నిర్దాక్షిణంగా నరికివేశారు. ఏళ్లుగా పెంచుతున్న చెట్లను అక్రమార్కులు అర్ధాంతరంగా నరికివేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం ప్రతి ఏడు లక్షలు ఖర్చు చేసి మొక్కలు నాటుతుంటే.. అక్రమార్కులు ఇలా అడ్డగోలుగా చెట్లను నరికివేస్తూ పర్యావరణానికి హాని కలిగిస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. లక్షలాది రూపాయలు ప్రభుత్వ నిధులతో చెట్లను పెంచితే కనీసం ఎలాంటి అనుమతి కూడా తీసుకోకుండా నరికి వేయడం ఏమిటని, దీనిపై అధికారులకు ఫిర్యాదు చేస్తామని స్థానికులు చెప్పారు.

## ప్రతాపచారికి నివాళులర్పించిన మార్కెట్ చైర్మన్



**కేసముద్రం, ఫిబ్రవరి 01 పల్లె వెలుగు**

మండలం లోని నారాయణపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు దురుసోజు ప్రతాపచారి గత నెల 22న అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందడంతో ఆదివారం ఏకాదశ కర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి ప్రతాపచారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి కాంగ్రెస్ పక్షాన అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతాపచారి మృతి చెందడం పట్ల కాంగ్రెస్ కి తీరని లోటు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కూరెల్లి సతీష్, గ్రామ సర్పంచ్ ధరావత్ యమునా సుమన్ నాయక్, మార్కెట్ డైరెక్టర్లు గుగులోతు వీరన్న, చిదురాల వసంతరావు, వార్డు సభ్యులు తాడూరి కవిత ఉమేష్, మాజీ ఎంపీటీసీ దారావత్ రవి నాయక్, గ్రామ మాజీ సర్పంచ్ ఊకంటి సారంగ రెడ్డి, సపావట్ వీరన్న, గుగులోత్ మంగీలాల్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

**వెల్దండ ఫిబ్రవరి 01 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక) :**



మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెందిన వావిళ్ళ వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా.. అల్లం తోట బావి తండా పరిధిలోని కళ్యాణవాగు తండాకు చెందిన రాత్లావత్ కుబ్యానాయక్ అనారోగ్యంతో ఆదివారం మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న అల్లం తోటబావి గ్రామ సర్పంచ్ రోజా అరుణ్ నాయక్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విజయ్, శివప్రసాద్, చంద్రశేఖర్, శంకర్, నర్సింగ్, ఉమాపతి, సుధీర్, శంకర్, తరుణ్, మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యం- సర్పంచ్ ప్రసాద్ గౌడ్

**వెల్దండ ఫిబ్రవరి 01 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక) :**



మండలంలోని బొల్లంపల్లి గ్రామంలో గల ఆంజనేయస్వామి దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం కోసం, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. గ్రామ సర్పంచ్ సత్తూరి ప్రసాద్ గౌడ్ ప్రత్యేక చొరవతో నూతన బోరు మోటర్ ను ప్రారంభించడం జరిగింది. ఆలయంలో ఏళ్ల తరబడి ఉన్న నీటి సమస్యను పరిష్కరించినందున గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చల్లా వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ చొప్పరి.రామకృష్ణ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదయ్య, వెల్దండ వాసవి క్లబ్ అధ్యక్షులు ఆలంపల్లి కృష్ణ, బ్రహ్మచారి, బోజచారి, అంజయ్య చారి, జగన్ చారి, రమేష్ చారి, పడాల వెంకటేష్,కొమ్ము రవి, సిహెచ్ లక్ష్మయ్య, సందీప్, శివ స్వాములు బన్నీ, అల్లాజీ, పారిశుద్ధ కార్మికులు పరమేశ్వర్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## హేమాద్రి వెంకటేశ్వర స్వామి సేవలో స్థానిక కీసర పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు

**పల్లె వెలుగు దినపత్రిక.**

కీసర. మండల్ లోని రాంపల్లి దయారా వెలిసిన వెంకులోని గుట్టలో వెలసిన శ్రీ హేమాద్రి వెంకటేశ్వర స్వామి వారికి మాఘ పౌర్ణమి రోజున గిరి ప్రదక్షిణ చేయడం అత్యంత శుభప్రదం, ఫలప్రదం, స్వామివారి ఆశీస్సులకు అనుకూలమైన రోజు అని వేదోత్తములైన ఆదిత్య శర్మ, ఆంజనేయ శర్మ, శ్రీనివాస్ శర్మ గార్ల మార్గదర్శనం లో నిర్ణయించబడిన సమయానికి అత్యంత భక్తి శ్రద్ధలతో ఆలయ చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డి మరియు ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యుల ఆధ్వర్యంలో హేమాద్రి వెంకటేశ్వర స్వామివారి గిరి ప్రదక్షిణ ఘనంగా జరిగింది. హేమాద్రి వెంకటేశ్వర స్వామి సేవలో స్థానిక కీసర పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హేమాద్రి వెంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను పల్లకిలో మోస్తూ అత్యంత భక్తితో స్వామి నామస్మరణతో, భక్తి గీతాలతో, భజన పాటలతో,



ఆడుతూ పాడుతూ పునర్నిర్మాణానికి ఇతోధికంగా సహకరిస్తున్న ధర్మదాతలు మరియు రాంపల్లి దయారా గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో గిరిప్రదక్షిణ చేయడం జరిగింది. ఆలయ చైర్మన్ కందాడి హనుమంత రెడ్డి గారు మాట్లాడుతూ ఇకనుండి ప్రతి మాసంలో వచ్చే పౌర్ణమి రోజున ఉదయం 5.00 గంటలకు గిరి ప్రదక్షణ ఉంటుంది కావున పెద్ద సంఖ్యలో భక్తులు



స్వామి సేవలో పాల్గొని ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ లు కామసాని బాల్రెడ్డి, గరుగుల మల్లేష్, జాయింట్ సెక్రెటరీ గాడి రాము, ఆర్గనైజింగ్ సెక్రటరీ పురుషోత్తం రెడ్డి, ట్రస్ట్ బోర్డు సభ్యులు ద్యాగాల సుధాకర్, వరగంటి నగేష్, బిట్ల గంగ సముద్రం, చొక్కపురం శ్రీరాములు, గురుగుల బాలనర్సింహా, గోక బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ సిట్ విచారణకు నిరసనగా బిఆర్ఎస్ శ్రేణుల ధర్నా

**కేసముద్రం, ఫిబ్రవరి 01 పల్లె వెలుగు దినపత్రిక.**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలన, ఇచ్చిన హామీల అమలు నుండి ప్రజల దృష్టి మరల్చడానికే బిఆర్ఎస్ శ్రేణులపై ముఖ్యమంత్రి లేనిపోని ఒత్తిడిలు చేస్తున్నారని బిఆర్ఎస్ కేసముద్రం మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్ లు అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యానిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలనను గాలికొదిలేసి, ప్రజలకు ఇచ్చిన హామీల మాటెత్తకుండా గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని ఓర్వలేక బిఆర్ఎస్



నాయకులపై అనాలోచిత కేసులతో ఇబ్బంది పెడుతున్నారని ప్రభుత్వ తీరును ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర సాధనతో పాటు, రాష్ట్ర అభివృద్ధికి అనునిత్యం కృషి చేసిన బిఆర్ఎస్ అధినాయకత్వంపై వ్యవహరిస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, మాజీ



మండల అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్, మోడెం రవీందర్ గౌడ్, గుంజపడుగు కొమ్మాలు, బిఆర్ఎస్ సర్పంచులు ఈసం లక్ష్మీనారాయణ, వాంకుడోత్ రవి నాయక్, ఏర్పుల కుమారస్వామి, ఎదురబోయిన సూరయ్య, కందునూరి మహేష్, బాలాజీ, మంగ్యా నాయక్, మాజీ సర్పంచ్ లు ఊకంటి యాకూబ్ రెడ్డి, కొండ్రెడ్డి శ్రీవాణి రవీందర్ రెడ్డి, గణపారపు సరిత రమేష్, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి: మంత్రి పొన్నం ప్రభాకర్

**కేసముద్రం ఫిబ్రవరి 01 పల్లె వెలుగు**

ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగిరేలా నాయకులు సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మురళి నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసముద్రం మున్సిపాలిటీ కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశంలో డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్, మాజీ జిల్లా అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి లతో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచేలా నేతలు సమన్వయం చేసుకుంటూ పని చేయాలని సూచించారు. ఏకాభిప్రాయం లేని వార్డులపై ముఖాముఖి మాట్లాడి సర్వేల ఆధారంగానే



పార్టీ టికెట్లు కేటాయించిందని, అందరూ కలిసి పనిచేయాలని తెలిపారు. కేసముద్రం మున్సిపాలిటీలో పోటీ చేసే అభ్యర్థులు ప్రతి ఒక్కరిని కలుపుకొని విజయం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, ఆర్టిఏ సభ్యులు రావుల మురళి, డిసిసి ఉపాధ్యక్షుడు



అంబటి మహేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నీలం దుర్గేష్ ముదిరాజ్, మార్కెట్ డైరెక్టర్లు చిదురాల వసంతరావు, ఎండి అయూబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ పోలెపల్లి నెహ్రూ రెడ్డి, దన్నసరి మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న, గ్రామ అధ్యక్షుడు కొండ సురేష్, తోట సుధాకర్, విజేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరునికి ఆదివారం పౌర్ణమి రోజున విశేష పూజలు



**-స్వామివారికి 108 లీటర్ల తో పాలాభిషేకము**

**-ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.**

**పాణ్యం. ఎస్.కొత్తూరు. పల్లె వెలుగు. ఫిబ్రవరి 1.**

పాణ్యం మండలంలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో ఆదివారం మాఘమాసము పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణ శర్మ, కంపమల్ల సురేష్ శర్మ ఆధ్వర్యంలో బ్రహ్మ ముహూర్తంలో ప్రాతఃకాల పూజలు, గంధం అభిషేక పూజలు, రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారి గుడిలో అఖండ దీపారాధన కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం మధ్యాహ్నకాల మహా నివేదన సమయంలో స్వామివారికి సర్ప సూక్తంతో సుగంధ ద్రవ్యాలతో మరియు స్వామివారికి 108 లీటర్ల తో పాలాభిషేకము, పంచామృత అభిషేకం,



మహా రుద్రాభిషేకం, మహా నైవేద్యం, మహా మంగళహారతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో యం.రామక్రిష్ణ, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, పోలీస్ సిబ్బంది రఫీ తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తాదులందరూ విశేషంగా స్వామి వారిని దర్శించుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తాదులందరికి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ప్రతి ఆదివారం మరియు మంగళవారాల లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తుంటారు.

# కంపమల్ల సుబ్బ సత్యనారాయణ శర్మ అన్నదాన సేవలకు చిరునామా

## -14 ఏళ్లుగా ఆగని అన్నదానం అర్చకుల ఆదర్శ సేవ. బైలుటి ఆంజనేయస్వామి ఆలయం వద్ద లక్ష మందికి అన్నదానం

**నంద్యాల ప్రతినిధి, ఫిబ్రవరి-1 పల్లె వెలుగు:**
భక్తి అంటే దేవుడి ముందు దీపం వెలిగించడమే కాదు... ఆకలితో ఉన్నవాడికి అన్నం పెట్టడమే నిజమైన ఆరాధన అనే భావనను జీవితంగా మలుచుకున్న వ్యక్తి కంపమల్ల సుబ్బ సత్యనారాయణ శర్మ. గత 14 ఏళ్లుగా మహాశివరాత్రి సందర్భంగా ఆయన శివభక్తులకు అందిస్తున్న అన్నదాన సేవలు నేడు ఆత్మకూరు పరిసర ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. నంద్యాల జిల్లా ఆత్మకూరు సమీపంలోని బైలుటి ఆంజనేయస్వామి ఆలయం వద్ద మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వేలాది మంది భక్తులు తరలివస్తారు. ఈ సందర్భంలో ఎవరికీ ఆకలి తెలియకూడదన్న సంకల్పంతో అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహిస్తున్నారు. ఈ సేవల ద్వారా ఇప్పటివరకు దాదాపు లక్ష మందికి పైగా భక్తులు భోజనం





స్వీకరించారని నిర్వాహకులు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమం కొత్తూరు సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు నాగ పుల్లయ్య శర్మ, వీరయ్య శర్మల ఆధ్వర్యంలో, కంపమల్ల సుబ్బ సత్యనారాయణ శర్మ పర్యవేక్షణలో సక్రమంగా కొనసాగుతోంది. కార్యక్రమ నిర్వహణలో కొత్తూరు దేవస్థానం బ్రాహ్మణ సత్రం శిష్య బృందం అంకితభావంతో సేవలందిస్తోంది. భక్తుల సహకారం, దాతల విరాళాలతో సాగుతున్న ఈ అన్నదాన యజ్ఞానికి అవసరమైన పాలు, పెరుగు మంజూరు కోసం ఇటీవల శ్రీశైల దేవస్థానం ఈవోను కూడా సంప్రదించగా, గత ఏడాది అక్కడి నుంచి సహకారం లభించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీశైలం ఇవో శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేసి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి లడ్డు ప్రసాదాలను నారాయణస్వామి అర్చక బృందం ఆధ్వర్యంలో అందజేశారు. కుల, మత భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ భోజనం అందిస్తూ, "అన్నదానం మహాదానం" అనే మాటకు జీవం పోస్తున్న ఈ సేవా కార్యక్రమం---పూజతో పాటు మానవ సేవకు సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరాన్ని మనకు గుర్తుచేస్తోందని భక్తులు, స్థానికులు హృదయపూర్వకంగా ప్రశంసిస్తున్నారు.

# బాహుదాలో ఇసుకను తోడేస్తున్నారు అక్రమార్కులపై కానరాని చర్యలు



**ఫిబ్రవరి-1 పల్లె వెలుగు:**
వర్షాకాలంలో గ్రామాలకు వరద ముప్పు. బాహుదా నదిలో ఇసుక అక్రమ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. ప్రధానంగా లొద్దపుట్టి, జగన్నాథపురం సమీపంలో ఇసుకను అక్రమార్కులు యథేచ్ఛగా తవ్వేస్తున్నారు. అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇటీవల ఆయా గ్రామాల ప్రజలు ఇసుక రవాణాను అడ్డుకున్నారు. కానీ అధికారులు, ప్రజాప్రతినిధుల పేర్లు చెప్పి తప్పించుకుంటున్నారు. ఇసుక తవ్వకాల కారణంగా తమకు ముంపు ముప్పు ఎదురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాహుదా నది.. ఒడిశాలో పుట్టి ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ప్రవహించి బంగాళాఖాతంలో కలుస్తోంది. ఇచ్ఛాపురం, కవిటి మండలాల్లో 12వేల ఎకరాలకు సాగునీరు అందిస్తోంది. ఇచ్ఛాపురం పట్టణంతోపాటు మరో 30 గ్రామాలకు తాగునీటి ప్రధాన ఆధారం కూడా బాహుదే. కానీ నదికి సంబంధించి సరైన నిర్వహణ లేదు. నదిలో ఇసుక అక్రమ తవ్వకాలు, గత పాలకుల తప్పిదాలు, నీటి ప్రవాహం మార్పులు తదితర కారణాలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఒడిశా ఎగువ ప్రాంతాల్లో అక్రమంగా నిర్మించిన ప్రాజెక్టులు కింద ప్రాంతంగా ఉన్న ఇచ్ఛాపురం నియోజకవర్గ ప్రజలకు శాపంగా మారుతున్నాయి. లెక్కలేనన్ని ఎత్తిపోతల పథకాలు ఒడిశా ప్రాంతాల్లో నిర్మించారు. వాటన్నింటినీ దాటుకొని కింది ప్రాంతాలకు నీరు రావడం గగనమవుతోంది. తాజాగా ఇసుక తవ్వకాలకు అడ్డాగా మారింది. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు చేపడుతూ.. రోజూ పదుల సంఖ్యల ట్రాక్టర్లలో అక్రమ రవాణా చేస్తున్నారు. రత్తకన్న-మశాఖపురం గ్రామాల మధ్య తోటల్లో ఇసుక నిల్వలు చేసి.. అక్కడి ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తూ విక్రయిస్తున్నారు. యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మొంథా తుఫాన్ సమయంలో జగన్నాథపురం వద్ద నదిలో ఇసుక తవ్వకాల కారణంగా నీరు గ్రామంలోకి చొచ్చుకొచ్చిందని పేర్కొంటున్నారు. తవ్వకాలను అడ్డుకోకపోతే భవిష్యత్ మరింత ముంపు ముప్పు తప్పదని ఆవేదన చెందుతున్నారు. అధికారులు స్పందించి ఇసుక అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. చర్యలు తీసుకుంటాం..బాహుదా నదిలో ఇసుక అక్రమ తవ్వకాలపై ఫిర్యాదులు వస్తున్న మాట నిజమే. దీనిపై దృష్టి పెట్టాం. ఆయా గ్రామాల్లో రెవెన్యూ సిబ్బందిని అప్రమత్తం చేశాం. బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే కేసులు నమోదు చేస్తాం.

# కేంద్ర బడ్జెట్ తెలంగాణను తీవ్రంగా నిరాశపరిచింది

## -భట్టి విక్రమార్క

**ఫిబ్రవరి-1 పల్లె వెలుగు:**
రాష్ట్ర విజ్ఞప్తులను విస్మరించిన కేంద్రం. హైదరాబాద్, టూరిజం, పరిశ్రమలకు అన్యాయం.ఎస్సీఎస్టీ, గ్రామీణ పేదలపై ప్రభావం.తెలంగాణ హక్కుల కోసం పార్లమెంట్‌లో పోరాటానికి పిలుపు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్ తెలంగాణ ప్రజలను తీవ్రంగా నిరాశపరిచిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి, మంత్రివర్గ బృందం స్వయంగా ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రిని కలిసి అనేక విజ్ఞప్తులు చేసినప్పటికీ, ఒక్కదాన్నీ పరిగణనలోకి తీసుకోకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. కోవిడ్ సమయంలో భారత్ బయోటెక్ ద్వారా ప్రపంచానికే ప్రాణవాయువు అందించిన హైదరాబాద్ ను ఫార్మా హబ్ కేటాయింపుల్లో విస్మరించడం అన్యాయమని భట్టి విక్రమార్క మండిపడ్డారు. అలాగే ఆడియోవీడియో, గేమింగ్ రంగాల్లో దేశానికే దిక్సూచిగా ఉన్న హైదరాబాద్‌ను పక్కనపెట్టి, 'ఆరెంజ్ ఎకానమీ'ని ముంబైకి తరలించడం వెనుక ఉద్దేశమేంటని ప్రశ్నించారు. రీజినల్ మెడికల్ వ్యాల్యూ హబ్‌ల ఏర్పాటులో తెలంగాణ పేరు లేకపోవడం రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే చర్యగా అభివర్ణించారు. టూరిజం రంగంలోనూ తెలంగాణను పూర్తిగా విస్మరించారని ఆయన ఆరోపించారు. రామప్ప దేవాలయం వంటి యునెస్కో వారసత్వ కట్టడాలు, మేడారం వంటి అంతర్జాతీయ గుర్తింపు పొందిన జాతరలు ఉన్నప్పటికీ, తెలంగాణను టూరిజం ప్యాకేజీలో చేర్చకపోవడం శోచనీయమన్నారు. సెమీకండక్టర్ పరిశ్రమల కోసం రాష్ట్రం చేసిన విజ్ఞప్తులను తోసిపుచ్చి, ఇతర రాష్ట్రాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా తెలంగాణ యువత ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. సింగరేణి సంస్థ రేర్ ఎర్త్ మినరల్స్ రంగంలో చేస్తున్న కృషిని కూడా



కేంద్రం గుర్తించకపోవడం సరికాదన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించడమే కాకుండా, వాటన్నింటినీ దాటుకొని కింది ప్రాంతాలకు నీరు రావడం గగనమవుతోంది. తాజాగా ఇసుక తవ్వకాలకు అడ్డాగా మారింది. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు చేపడుతూ.. రోజూ పదుల సంఖ్యల ట్రాక్టర్లలో అక్రమ రవాణా చేస్తున్నారు. రత్తకన్న-మశాఖపురం గ్రామాల మధ్య తోటల్లో ఇసుక నిల్వలు చేసి.. అక్కడి ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తూ విక్రయిస్తున్నారు. యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామీణ పేదల జీవనాధారమైన ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచేలా కేంద్రం వ్యవహరిస్తోందని భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు.అన్యాయమని భట్టి విక్రమార్క మండిపడ్డారు. అలాగే ఆడియోవీడియో, గేమింగ్ రంగాల్లో దేశానికే దిక్సూచిగా ఉన్న హైదరాబాద్‌ను పక్కనపెట్టి, 'ఆరెంజ్ ఎకానమీ'ని ముంబైకి తరలించడం వెనుక ఉద్దేశమేంటని ప్రశ్నించారు. రీజినల్ మెడికల్ వ్యాల్యూ హబ్‌ల ఏర్పాటులో తెలంగాణ పేరు లేకపోవడం రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే చర్యగా అభివర్ణించారు. టూరిజం రంగంలోనూ తెలంగాణను పూర్తిగా విస్మరించారని ఆయన ఆరోపించారు. రామప్ప దేవాలయం వంటి యునెస్కో వారసత్వ కట్టడాలు, మేడారం వంటి అంతర్జాతీయ గుర్తింపు పొందిన జాతరలు ఉన్నప్పటికీ, తెలంగాణను టూరిజం ప్యాకేజీలో చేర్చకపోవడం శోచనీయమన్నారు. కేంద్రం తన ద్రవ్య లోటు పరిమితిని 4.3 శాతానికి పెంచుకున్నప్పటికీ, రాష్ట్రానికి మాత్రం 4 శాతం పరిమితి కూడా అనుమతించకపోవడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. తెలంగాణ దేశంలో అంతర్భాగం కాదా అని ప్రశ్నించారు. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న తెలంగాణ లక్ష్యానికి కేంద్రం తోడ్పాటు అందించాల్సిన అవసరం ఉందని, రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర పార్లమెంట్ సభ్యులందరూ ఈమున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా త్వరలో నిర్మల్‌కు రానున్నట్లు బీజేపీ ఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో సభ ఏర్పాట్లను పరిశీలించేందుకు బీజేపీ రాష్ట్ర ఇంచార్జి అభయ్ పాటిల్ తో కలిసి ఆయన నేడు నిర్మల్‌లో పర్యటించారు. కేంద్ర హోం మంత్రి పర్యటనకు సంబంధించి సభ ప్రాంగణం, హెలిప్యాడ్ ల్యాండింగ్ ప్రదేశాలను నేతలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లు, రాకపోకల సౌకర్యాలు, సభ నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలపై అధికారులతో చర్చించారు. అమిత్ షా పర్యటన విజయవంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని నేతలు సూచించారు. అన్యాయంపై గళమెత్తాలని, పార్లమెంట్‌లో తెలంగాణ హక్కుల కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

# కెసిఆర్ కు సిట్ నోటీసులు-బీఆర్ఎస్ నేతల ఆందోళన



**వెల్దండ ఫిబ్రవరి 01 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):**
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బారాస అధినేత కెసిఆర్ కు సిట్ నోటీసులు జారీ చేయడం పట్ల వెల్దండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారిపై వెల్దండ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సింగల్ విండో మాజీ చైర్మన్ జూపల్లి భాస్కరరావు, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్ లు మాట్లాడుతూ.. రాజకీయ కుట్రలో భాగంగానే కేసిఆర్ కు నోటీసులు జారీ చేశారని, నోటీసుల పేరుతో బీఆర్ ఎస్ ను ఇబ్బందులు పెట్టాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్టా రాంరెడ్డి, నాగులు నాయక్, కానుగుల జోగయ్య, మాజీ ఎంపీటీసీ లింగం, మాజీ సర్పంచ్ శేఖర్, మాజీ ఎంపిటిసి హనుమంత్ నాయక్, బీఆర్ఎస్వి మండల యూత్ ప్రెసిడెంట్ జంగిలి యాదగిరి, వార్డు సభ్యులు సిర్సనగండ్ల శేఖర్, జంగిలి సునీత ఆనంద్, జంగిలి ప్రసాద్, మంగళగిరి సత్యం, మండల ఉపసర్పంచుల మాజీ అధ్యక్షుడు రాజు నాయక్, యువ నాయకులు పోలే అశోక్, ప్రవీణ్, గోరటి దశరథం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్పంచ్ కొండల్ యాదవ్ జన్మదిన వేడుకలు

## -ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**వెల్దండ ఫిబ్రవరి 01 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):**
పెద్దన్న మండలం పోతేపల్లి గ్రామ సర్పంచ్ కొండలు యాదవ్ జన్మదిన వేడుకలు మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. రాబోయే రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు అనుభవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, చెర్కూర్ సర్పంచ్ శ్రీనివాస్, బర్కత్ పల్లి ఉపసర్పంచ్ నరసింహ, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్, మాజీ ఎంపీటీసీ భీమయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీ లింగం, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కానుగుల జోగయ్య, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ నాగులు నాయక్, వార్డు సభ్యులు సిర్సనగండ్ల శేఖర్, యూత్ అధ్యక్షులు జంగిలి యాదగిరి, పిల్లి శ్రీను, కట్ట అనిల్, వెంకటేష్, భాస్కర్, జంగిలి ప్రవీణ్, ఈదులపల్లి జగన్, జోగు రవికుమార్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సిట్ పేరుతో కేసీఆర్ పై వేదింపులు

## -రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్

**వెల్దండ ఫిబ్రవరి 01 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):**
మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు మీద సిట్ పేరుతో వేదింపులకు పాల్పడడం సమంజసం కాదని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం కృషి చేసిన ఆయనపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం సరికాదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, మాజీ ఏపీపి అనిల్ కుమార్, మాజీ ఎంపిటిసిలు లింగం, హనుమంతు నాయక్, నాగులు నాయక్, మండల ఉపసర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు వావిళ్ళ అల్వాల్ యాదవ్, జంగిలి ఆనంద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# తెగుతున్న బంధాలు



**ఫిబ్రవరి-1 పల్లె వెలుగు:**
మెదడు పనిచేసే స్థాయి పెరుగుతోంది. హృదయం స్పందించే స్థాయి తరుగుతోంది. సౌకర్యాలు పెరుగుతున్నాయి. సాంగత్యాలు తగ్గుతున్నాయి. కొత్త కొత్త వస్తువుల ఆవిష్కరణ. మనస్సు విప్పుకోవటం తిరస్కరణ. ఆధునికత ఆకాశన్నంటుతోంటే, అనుబంధాలు అడుగంటి పోతున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలు.. అనారోగ్యాల దేహాలు. ఆస్తుల విలువలు పెరిగాయి. సంబంధాల మధ్య విలువలు తరిగాయి. వీటికి కారణాలను రెండు వందలయేండ్ల క్రితమే జన్మించిన మహామేధావి మార్క్స్ వివరించాడు. మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలేనని. ప్రతి చోటా అది సత్యమని రుజువవుతూనే ఉంది. కానీ ఆ రకమైన సంబంధాల నుండి బయటపడే ప్రయత్నం, తపన సరిగా జరగడమే లేదు. ఇంకా అనేక భ్రమలలో కొనసాగడమే దీనికి కారణం. ఆపదో, విపత్తో, దుర్మార్గమో జరిగినప్పుడు మాత్రమే ఏమిటీ దారుణమని విస్మయపడతాం. తర్వాత మరచిపోతాం. కానీ ఎలాంటి అమానవీయ సంబంధాలలోకి మనం నెట్టబడుతున్నామో ఆలోచించం. ఇదిగో ఈ చిన్న సంఘటన. మన పిల్లలలో ఎలాంటి భావనలు పాదుకొల్పుతున్నామో అవగాహన చేయిస్తుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలో ఓ ప్రభుత్వ పాఠశాలలో నాలుగో తరగతి వార్షిక పరీక్షల్లో భాగంగా ఆంగ్ల ప్రశ్నాపత్రంలో 'అమ్మకు నచ్చేవి.. నచ్చని వాటి గురించి రాయమని ఒక ప్రశ్న ఇచ్చారు. దానికి ఆ విద్యార్థిని 'అమ్మకు నచ్చనిది నాయనమ్మ, తాతయ్య' అని రాయడం జరిగింది. ఎంత స్పష్టంగా ఆ చిన్నారి రాసింది! వృద్ధాప్యంలో తల్లిదండ్రులు, అత్తమామలు ఎంతో భారంగా మారారని, వారి పట్ల ప్రేమ ఎలా ఉన్నదో ఆ విద్యార్థిని ద్వారా అర్థమవుతుంది. మానవ సంబంధాల్లో వచ్చిన మార్పు తెలిపేందుకు ఈ ఒక్క సమాధానం చాలదూ! ఎప్పటి నుంచో మానవ సంబంధాలలో మార్పు వచ్చినప్పటికీ, వ్యక్తం చేయటం, అంత దుర్మార్గంగా ఆచరించడటం తప్పనే భావన ఒకటి ఉండేది. ఇప్పుడలాంటిదేమీ లేదు. కనిపెంచిన తల్లిదండ్రులను సైతం, చూడలేక గెంటివేయటం, చంపివేయడమూ మనం చూస్తున్నాం. జీవితాంతమూ కలిసి ఉంటామని ప్రమాణాలు చేసిన వివాహ సంబంధాలూ తెంచేసుకోటమే కాదు, చంపేసుకోవటమూ చాలా తేలిక వ్యవహారంగా మారిపోయింది. భార్యలను చంపుతున్న భర్తలు, భర్తలనుచంపుతున్న భార్యలు. ఈ మధ్య నాగర్‌కర్నూల్ జిల్లాలో ఓ వివాహిత థ్రిల్లర్ సినిమాను తలపించేలా భర్తను ప్రియుడి చేత చంపించి ఆ తర్వాత భర్తపై రసాయనికదాడి జరిగిందని తానే ఫిర్యాదుచేసింది. మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలో ఓ మహిళ తన ప్రియుడితో కలసి భర్తను హత్య చేయించింది. చిత్తూరు జిల్లా పుత్తూరులో కిరాయి హంతకులతో ఓ వైద్యుడు భార్యను హత్య చేయించాడు. భార్యను చంపడానికి సుపారీ ఇస్తాడొకడు. మత్తు మందిచ్చి గొంతు నులుముతాడొకడు. భర్తను చంపడానికి ప్రియుడితో పథకం వేస్తుందొకరు. ఇలా రోజురోజుకు ఈ మానవ సంబంధాల విధ్వంస చిత్రాలు మన కళ్లెదుట కనిపిస్తూనే ఉన్నాయి. మానవ విలువలు, సామాజిక కట్టుబాట్ల కంటే, శారీరక సుఖాలకు సౌకర్యాలకు ప్రాధాన్యం పెరిగింది. విలాసవంతమైన జీవనం, డబ్బు, ఖరీదైన వస్తువులపట్ల మోజు, అధికారం, ఇతర ప్రయోజనాలే ప్రధానమైపోయాయి. దానికి తోడు సినిమాలు, సీరియళ్లు, సెల్‌ఫోన్లు, మీడియా ప్రభావాలు విపరీతంగా పెరిగాయి. ఆధునిక జీవనశైలి భ్రమల్లోపడి కొట్టుకుపోతున్నారు. కుటుంబాల్లో పర్యవేక్షణ తగ్గడం, సభ్యుల మధ్య సంభాషణలూ కొరవడటం ఆరోగ్య సమస్యలూ కొన్ని కారణాలు. ప్రధానంగా ఆర్థికపరమైన అంశాలే అధిక ప్రభావంగా పనిచేస్తున్నాయి. మనుషుల మధ్య సంబంధాలు వస్తు, సౌకర్యాల బంధాలుగా మారిపోయాయి. ఒక వస్తువును వాడుకొని వొదిలేసే, విసిరేసే పద్ధతిలోనే మనుషులనూ వాడుకొని వొదిలేయటం, లేదా చంపేయటం వరకూ వచ్చేసింది. మన విద్యా వ్యవస్థ కూడా యువతను ఆర్థిక కార్యకలాపాల ప్రాధాన్యంలోకే నెడుతున్నది. ఆదాయాల లేమి, అవకాశాల కొరత కూడా మనుషుల్ని వొత్తిడిలోకి నెట్టి, మానసిక అనారోగ్యానికి గురిచేస్తున్నది. అందుకే కవయిత్రి జరీనాబేగం ఇలా అంటారు. "ఒక సంబంధం, ఇష్టాఇష్టాలకు మధ్య కాదు, ప్రణాళికలకు పథకాలకు మధ్య / ఒక ఒప్పందం బంధాలకి, బంధుత్వాలకి మధ్య కాదు. అవకాశాలకు, అవసరాలకూ మధ్య / ఒక సమైక్యతా భావం కుటుంబానికీ కుటుంబానికీ మధ్య కాదు. డబ్బుకూ హోదాకు మధ్య. / ఒక అవగాహన మనిషికీ మనిషికీ మధ్య కాదు. ఆస్తులకూ అంతస్తులకు మధ్య. / అసలు విలువలు జీవితం నుండి వేరయి, జీవన ప్రమాణాలకే పరిమితమైనపుడు, ఆర్ద్రత కూడా హృదయాన్ని విడిచి, ఆ మనిషిని శుష్క ఎడారిగా మిగులుస్తుంది". మానవ విలువలు కోల్పోయి, మనిషి మనిషి కాకుండా పోయాక, భార్యలను చంపుతున్న భర్తలు, భర్తలనుచంపుతున్న భార్యలు. ఈ మధ్య నాగర్‌కర్నూల్ జిల్లాలో ఓ వివాహిత థ్రిల్లర్ సినిమాను తలపించేలా భర్తను ప్రియుడి చేత చంపించి ఆ తర్వాత భర్తపై రసాయనికదాడి జరిగిందని తానే ఫిర్యాదుచేసింది. మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలో ఓ మహిళ తన ప్రియుడితో కలసి భర్తను హత్య చేయించింది. చిత్తూరు జిల్లా పుత్తూరులో కిరాయి హంతకులతో ఓ వైద్యుడు భార్యను హత్య చేయించాడు. భార్యను చంపడానికి సుపారీ ఇస్తాడొకడు. మత్తు మందిచ్చి గొంతు నులుముతాడొకడు. భర్తను చంపడానికి ప్రియుడితో పథకం వేస్తుందొకరు. ఇలా రోజురోజుకు ఈ మానవ సంబంధాల విధ్వంస చిత్రాలు మన కళ్లెదుట కనిపిస్తూనే ఉన్నాయి. మానవ విలువలు, సామాజిక కట్టుబాట్ల కంటే, శారీరక సుఖాలకు సౌకర్యాలకు ప్రాధాన్యం పెరిగింది. విలాసవంతమైన జీవనం, డబ్బు, ఖరీదైన వస్తువులపట్ల మోజు, అధికారం, ఇతర ప్రయోజనాలే ప్రధానమైపోయాయి. దానికి తోడు సినిమాలు, సీరియళ్లు, సెల్‌ఫోన్లు, మీడియా ప్రభావాలు విపరీతంగా పెరిగాయి. ఆధునిక జీవనశైలి భ్రమల్లోపడి కొట్టుకుపోతున్నారు. కుటుంబాల్లో పర్యవేక్షణ తగ్గడం, సభ్యుల మధ్య సంభాషణలూ కొరవడటం ఆరోగ్య సమస్యలూ కొన్ని కారణాలు. ప్రధానంగా ఆర్థికపరమైన అంశాలే అధిక ప్రభావంగా పనిచేస్తున్నాయి. ఎన్ని సమకూరినా ఏం లాభం! ఈ తిరోగమన సమాజాన్ని మార్చడమే మన ముందున్న కర్తవ్యం.

# కేంద్ర బడ్జెట్ 2026లో తెలుగు రాష్ట్రాల కేటాయింపులు

**ఫిబ్రవరి-1 పల్లె వెలుగు:**
హైస్పీడ్ రైలు, టూరిజానికి ప్రాధాన్యం రేర్ ఎర్త్ కారిడార్లతో ఏపీకి అవకాశం. ఈస్ట్ కోస్ట్ కారిడార్‌తో తీరప్రాంత లాభం. అమరావతి, హైదరాబాద్ మెట్రోకు నిరాశ. కేంద్ర బడ్జెట్ 202627లో తెలుగు రాష్ట్రాలకు పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించారు. హైస్పీడ్ రైలు కారిడార్లు, టూరిజం అభివృద్ధి, రేర్ ఎర్త్ కారిడార్లు వంటి కీలక అంశాలను బడ్జెట్‌లో ప్రకటించారు. దీంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు కొంత ఊరట లభించినప్పటికీ, కొన్ని కీలక ప్రాజెక్టుల విషయంలో మాత్రం నిరాశ తప్పలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. టూరిజం రంగంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ప్రాధాన్యం దక్కింది. అరకు వ్యాలీలో పర్యావరణ అనుకూలమైన మౌంటైన్ ట్రయల్స్‌ను అభివృద్ధి చేయనున్నారు. ట్రెక్కింగ్, హైకింగ్‌కు కొత్త డెస్టినేషన్‌గా అరకును ప్రోత్సహించనున్నారు. అలాగే పులికట్ సరస్సు పరిసరాల్లో బర్డ్-వాచింగ్ ట్రయల్స్ అభివృద్ధి చేసి నేచర్ టూరిజాన్ని పెంపొందించడంతో పాటు, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా హోమ్‌స్టేలు, గైడ్ల క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నారు. బౌద్ధ, హెరిటేజ్ టూరిజం పథకాల ద్వారా కూడా ఆంధ్రప్రదేశ్‌కు పరోక్ష ప్రయోజనాలు దక్కనున్నాయి. రవాణా రంగంలో మూడు కీలక హైస్పీడ్ రైల్ కారిడార్లను ప్రతిపాదించారు. పూణేహైదరాబాద్, హైదరాబాద్‌బెంగళూరు, హైదరాబాద్‌చెన్నై మధ్య హైస్పీడ్ రైలు మార్గాలు నిర్మించనున్నారు. దీని ద్వారా హైదరాబాద్ కు ప్రత్యక్ష లాభం కలగనుండగా, దక్షిణ ఆంధ్రప్రదేశ్‌కు పరోక్షంగా కనెక్టివిటీ పెరగనుంది. అలాగే ఈస్ట్ కోస్ట్ ఇండస్ట్రియల్ కారిడార్ (పూర్వోదయ) కింద తూర్పు తీరంలో ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రియల్ కారిడార్‌ను అభివృద్ధి చేయనున్నారు. దుర్గాపూర్ నోడ్‌తో అనుసంధానమయ్యే ఈ కారిడార్ ద్వారా ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంత పోర్టులు, పరిశ్రమలు, లాజిస్టిక్స్ రంగాలు ప్రధాన లబ్ధిదారులుగా మారనున్నాయి. మరోవైపు ఓడిశా, కేరళ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో రేర్ ఎర్త్ మినరల్స్ మైనింగ్, ప్రాసెసింగ్, పరిశోధన, తయారీ కోసం ప్రత్యేక రేర్ ఎర్త్ కారిడార్లను ఏర్పాటు చేయనున్నారు. అయితే బడ్జెట్‌లో ఏపీ రాజధాని అమరావతి కు నిధులు కేటాయించకపోవడం తీవ్ర



నిరాశకు గురిచేసింది. ఇటీవల కేంద్రం విడుదల చేసిన ఆర్థిక సర్వేలో అమరావతి ప్రస్తావన రావడంతో భారీ నిధులు కేటాయిస్తారనే ఆశలు ఏర్పడ్డాయి. కానీ బడ్జెట్‌లో అమరావతికి ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడంతో ఆ ఆశలు ఆవిరయ్యాయి. అలాగే తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేస్తున్న హైదరాబాద్ మెట్రో విస్తరణకు కూడా నిధులు కేటాయించలేదు. తెలంగాణలోని ఇతర ప్రధాన ప్రాజెక్టులకు కూడా బడ్జెట్‌లో ప్రాధాన్యం లభించకపోవడంతో, అభివృద్ధి ప్రకటనలతో పాటు నిరాశ కలిగించిన బడ్జెట్‌గా తెలుగు రాష్ట్రాల్లో చర్చ కొనసాగుతోంది.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి : పొన్నం ప్రభాకర్

**ఫిబ్రవరి-1 పల్లె వెలుగు:**
మహబూబాబాద్ జిల్లాలో విస్తృత పర్యటన. కాంగ్రెస్ ముఖ్య నేతలతో సమన్వయ సమావేశం. ఏకాభిప్రాయం లేని వార్డులపై సర్వేల ఆధారంగా టికెట్లు. పొత్తులో భాగంగా సీపీఐతో కలిసి పని చేయాలని పిలుపు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని, అన్ని స్థానాల్లో పార్టీ అభ్యర్థులు గెలిచేలా నేతలంతా సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో చర్చలు జరిపారు. ఈ సమావేశంలో మహబూబాబాద్, ఇల్లందు, కేసముద్రం మున్సిపాలిటీలకు చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు మురళీ నాయక్, కోరం కనకయ్య, డీసీసీ అధ్యక్షులు ఉమా మురళీ నాయక్, దేవి ప్రసన్నతో పాటు ఇతర ముఖ్య నేతలు హాజరయ్యారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో పని చేయాలని పొన్నం ప్రభాకర్ సూచించారు. ఏకాభిప్రాయం లేని వార్డుల విషయంలో ముఖాముఖి చర్చలు జరిపి, సర్వేల ఆధారంగానే పార్టీ టికెట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి, పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అందరూ కలిసి పనిచేయాలని ఆయన కోరారు. మున్సిపల్ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి కీలకమైనవని, క్షేత్రస్థాయిలో పార్టీ బలాన్ని నిరూపించాల్సిన అవసరం ఉందని అన్నారు. పొత్తులో భాగంగా సీపీఐ పోటీ చేస్తున్న స్థానాల్లో కాంగ్రెస్, సీపీఐ కలిసి పనిచేయాలని పొన్నం ప్రభాకర్ సూచించారు. కూటమి ఐక్యతను కాపాడుతూ ముందుకు సాగాలని ఆయన నేతలకు దిశానిర్దేశం చేశారు. అలాగే మహబూబాబాద్,




ఇల్లందు, కేసముద్రం మున్సిపాలిటీల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు డీసీసీ అధ్యక్షుల ద్వారా బిఫారాలు అందజేసినట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేలా సమష్టిగా కృషి చేయాలని సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు.

# ఆ వయసులోపు పిల్లలపై సోషల్ మీడియాను బ్యాన్ చేయండి

## ప్రధానికి సోనూసూద్ రిక్వస్ట్

**ఫిబ్రవరి-1 పల్లె వెలుగు:**
ఏళ్లలోపు పిల్లలపై సోషల్ మీడియా నిషేధం విధించాల్సిన అవసరం ఉందని బాలీవుడ్ సినీనటుడు సోనూసూద్ పేర్కొన్నారు. సోషల్ మీడియా వినియోగంపై ఎక్స్ వేదికగా ఓ పోస్టును పెట్టారు. ఈ పోస్టు ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ముఖ్యంగా ప్రస్తుత కాలంలో పిల్లలు భోజనం చేస్తూ కూడా ఫోన్లు స్క్రోలింగ్ చేస్తున్నారని, ఆ విషయాన్ని తల్లిదండ్రులు సైతం పట్టించుకోకపోవడం పట్ల సోనూసూద్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ.. ఇది మన భవిష్యత్తు కాకూడదని హెచ్చరించారు. ఈ క్రమంలోనే 16 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియాను దూరం చేయడం తక్షణ అవసరమని అన్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ దిశగా అడుగులు వేసిందని, త్వరలో గోవా ప్రభుత్వం కూడా దీనిని అనుసరించే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీనిని ఒక జాతీయ ఉద్యమంగా మార్చాలని గౌరవ ప్రధాని నరేంద్ర మోడిని కోరుతూవిలాసవంతమైన జీవనం, డబ్బు, ఖరీదైన వస్తువులపట్ల మోజు, అధికారం, ఇతర ప్రయోజనాలే ప్రధానమైపోయాయి. దానికి తోడు సినిమాలు, సీరియళ్లు, సెల్‌ఫోన్లు, మీడియా ప్రభావాలు విపరీతంగా పెరిగాయి. ఆధునిక జీవనశైలి భ్రమల్లోపడి కొట్టుకుపోతున్నారు. కుటుంబాల్లో పర్యవేక్షణ తగ్గడం, సభ్యుల మధ్య సంభాషణలూ కొరవడటం ఆరోగ్య సమస్యలూ కొన్ని కారణాలు. ప్రధానంగా ఆర్థికపరమైన అంశాలే అధిక ప్రభావంగా



పనిచేస్తున్నాయి.మనుషుల మధ్య సంబంధాలు వస్తు, సౌకర్యాల బంధాలుగా మారిపోయాయి. ఒక వస్తువును వాడుకొని వొదిలేసే, విసిరేసే పద్ధతిలోనే మనుషులనూ వాడుకొని వొదిలేయటం, లేదా చంపేయటం వరకూ వచ్చేసింది. పిల్లల మానసిక ఆరోగ్యాన్ని రక్షించుకోవాల్సిన పేర్కొన్నారు.

# సమ్మక్కసారలమ్మ ఆశీస్సులతో మేడారం మహాజాతర ఘన విజయం

**-భక్తుల సహకారంతో చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహణ**

**-ముందస్తు ప్రణాళికలు, నూతన అభివృద్ధి పనులు ఫలితం**

**-అధికార యంత్రాంగం సమన్వయమే విజయానికి మూలం: మంత్రి సీతక్క**



**ఫిబ్రవరి-1 పల్లె వెలుగు:**
మేడారం సమ్మక్కసారలమ్మ మహాజాతర ఈ ఏడాది అత్యంత ఘనంగా, చరిత్రలో నిలిచిపోయే విధంగా విజయవంతంగా ముగిసిందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. కోట్లాది మంది భక్తులు ఎలాంటి అసౌకర్యాలు ఎదుర్కోకుండా తల్లులను ప్రశాంతంగా దర్శించుకోవడం ప్రభుత్వ యంత్రాంగం సాధించిన గొప్ప విజయమని ఆమె పేర్కొన్నారు. తల్లుల వనప్రవేశం అనంతరం మేడారంలోని మీడియా సెంటర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి ఈ వివరాలు వెల్లడించారు. జాతర నిర్వహణకు ముందే రూపొందించిన సమగ్ర ప్రణాళికలు, స్పష్టమైన వ్యూహాలు, శాఖల మధ్య సమన్వయంతో చేపట్టిన ఏర్పాట్లు పూర్తిస్థాయిలో ఫలించాయని మంత్రి సీతక్క తెలిపారు. రవాణా సౌకర్యాలు, వైద్య సేవలు, తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్, అగ్నిమాపక, పోలీస్ భద్రత వంటి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయడం వల్ల జాతర ఎక్కడా అంతరాయం లేకుండా సాగిందని వివరించారు. ఈ ఏడాది జాతరకు ప్రత్యేక ఆకర్షణగా నూతనంగా చేపట్టిన అభివృద్ధి పనులు నిలిచాయని మంత్రి పేర్కొన్నారు. అమ్మవార్ల గద్దెల ప్రాంగణాలను మరింత సౌకర్యవంతంగా, బలపరుస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈ మహాజాతరను విజయవంతం చేయడంలో అహర్నిశలు కృషి చేసిన జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, మీడియా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, స్వచ్ఛంద సేవకులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ మంత్రి సీతక్క హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా సంస్కృతికి స్ఫూర్తిగా సమ్మక్క సారలమ్మ స్మృతి



**ఫిబ్రవరి-1 పల్లె వెలుగు:**
ప్రత్యామ్నాయ ప్రజా సంస్కృతి నిర్మాణంలో నేలవిడిచి సాము చేస్తున్నామన్న విమర్శలకు ప్రతిస్పందనగా, సమ్మక్కసారలమ్మల అస్తిత్వ పోరాట స్మృతి నుంచి ప్రజా సాంస్కృతిక ఉద్యమ నిర్మాణానికి దారులు వేసుకోవచ్చనే ప్రతిపాదన ఆలోచనాపరులైన ఉస్మానియా విద్యార్థుల నుంచి మొదలయ్యింది. సమ్మక్క సారలమ్మల వనజాతర జనజాతరగా విస్తరిస్తున్న క్రమాన్ని ఒడిసిపట్టుకుని మేడారం పోదామన్న వారి పాటల సీడీ ఆవిష్కర ణకు నేను ఓయూకు వెళ్లలేకపోయాను. అయితే ఉస్మానియా ప్రతినిధిగా నలిగింటి శరత్ అరుణోదయ కార్యాలయానికి వచ్చి తమ ఆర్తిని ప్రకటించిన తర్వాతనే నేనీ ప్రతిపాదనతో ప్రజల ముందుకు వస్తున్నాను. గతం నుంచి గుణపాఠాలు తీసుకుని, వర్తమానాన్ని పాఠంగా నేర్చుకుంటూ భావి సాంస్కృతికోద్యమానికి బాటలు వేసుకోవడానికి ఇదొక మంచి సందర్భం. మాతృస్వామ్యానికి ఆనవాళ్లుగా ఉన్న తెలంగాణ గ్రామ లోగిళ్ళను కమ్మేస్తున్న పితృస్వామ్య సంస్కృతిలో ఏడుగురు అక్క చెల్లెళ్లయిన గ్రామ దేవతలు కనుమరుగవుతున్న క్రమానికి భిన్నంగా మేడారంలో అమ్మల కొలుపు పెరుగుతూ వస్తోంది. ఆ జనజాతర విస్తరిస్తుండగా మేడారంలో సమ్మక్క సారలమ్మల విగ్రహాలు చేయించి, అక్కడో గుడి నిర్మాణం చేపట్టి, శాశ్వత పూజారులను నియమించి నిత్య పూజలతో ఆదివాసుల సంప్రదాయాలను కనుమరుగు చేయాలన్న కుట్రలు జరిగాయి. ఆ సమయంలో జనశక్తి నాయకుడు శంకరన్న (కృష్ణారెడ్డి) నాయకత్వంలో సాంస్కృతిక రంగంలో జరిపిన వర్గ పోరాటానికి ముందు వరుసలో ఉన్నవాళ్లలో సీతక్క కూడా ఒకరు. యాదృచ్ఛికంగా ఇప్పుడు ఆమె మంత్రిగా ఉంటూ సమ్మక్క సారలమ్మల గద్దెలను బ్రాహ్మణీకరించకుండా ఆధునికీకరించడంలో కూడా ముందున్నారు. అక్కడే జన సమూహాన్ని ఉద్దేశించి మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 'సమ్మక్కసారక్కల ధీరత్వమే దైవత్వంగా కొలువబడుతున్నదని' అభివర్ణించారు. 1946లో వరంగల్ సుబేదార్‌గా ఉన్న అమీర్ అలీఖాన్ పర్యవేక్షణలో కూడా ఆదివాసీ సంప్రదాయాలకు ఘనమైన గౌరవం దక్కిందని ప్రతీతి. 1996లో ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం ఈ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించింది. మేడారం జాతరపై కొన్ని అకడమిక్ పరిశోధనలు జరిగాయి. ఇటీవల పలు వ్యాసాలు వెలువడ్డాయి. తెలంగాణ ఉద్యమం నుంచి పాటల పరంపర మొదలయింది. 'సమ్మక్కసారక్కల సాంస్కృతిక పోరాట వారసత్వాన్ని కొనసాగిద్దాం. అడవులను, ఆదివాసులను, మాతృస్వామిక ప్రేమలను కాపాడుకుందా'మన్న పిలుపుతో ఓయూ విద్యార్థులు ఈ ఏడాది నూతన కార్యక్రమానికి నాంది పలికారు. వైవిధ్యభరితమైన తెలంగాణ చరిత్రలో, పితృస్వామిక సంకెళ్లను తెంచుకుని రాణి రుద్రమదేవి కాకతీయ సామ్రాజ్యానికి పట్టపురాణి అయింది. సమ్మక్కసారలమ్మల పోరాటాన్ని నెత్తుటేరుల్లో ముంచిన ఆమె మనుమడు ప్రతాపరుద్రుణ్ణి ఢిల్లీ పాదుషాలు బందీగా తీసుకుపోతున్నప్పుడు ఆయన నర్మదా నదిలో దూకి ఆత్మార్పణ చేసుకున్నాడు. ఇది తెలంగాణ ఆత్మగౌరవానికి నాంది పలికిందని ప్రొఫెసర్ కేశవరావు జాదవ్ అన్నారు. అయితే రాజ్యం కోసం ఆత్మార్పణ చేసుకున్న రాజు చరిత్ర శిలా శాసనాల్లో ఉంటే ఆదివాసుల కోసం పోరాడిన సమ్మక్కసారక్క, పగిడిద్దరాజుల సాహసం ప్రజల విశ్వాసాల్లో నిలిచి ఉంది. జంపన్న ఆత్మార్పణ సంపెంగ వాగును జంపన్న వాగుగా మార్చింది. యుద్ధంలో గాయపడి శత్రువు చేతికి చిక్కని సమ్మక్క నెత్తుటి బొట్లను కుంకుమ వర్ణంలో ప్రజలు నేటికీ ఆరాధిస్తున్నారు. ఇది ధీరత్వమా? దైవత్వమా? ఆదివాసి కోణం నుంచి నిర్వచించుకుని ప్రగతిశీల శిబిరం కదిలి రావాలి. ఈ సందర్భంగా ఎక్కడో న్యూజిలాండ్‌లో సరిగ్గా 13వ శతాబ్దిలో స్థిరపడ్డ మావోరి తెగ ప్రజలు మేడారం జాతరకు కదిలి వచ్చారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆహ్వానంతో సి.డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మావోరి తెగవారి సంప్రదాయ హాకా నృత్యం రవీంద్రభారతిలో జనవరి 28న ప్రదర్శితమైంది. 162 ఏళ్ల న్యూజిలాండ్ పార్లమెంటు (పారమెట అవోటియారోవా) చరిత్రలో మావోరి తెగ ప్రజల హక్కులను హరించే బిల్లును వ్యతిరేకిస్తూ 2025 అక్టోబర్ 14న 22 ఏళ్ల పార్లమెంటు సభ్యురాలు హాన రెపెట్టి బిల్లు కాగితాలను చింపివేస్తూ మొదలుపెట్టిన హాకా నృత్యం నా కళ్ళ ముందు కదలాడింది. కానీ భారత్‌లో దిలీప్ సింగ్ బూరియా కమిషన్ సిఫార్సులనే ఏమార్చిన ఏలికలతో మన ఆదివాసీ గిరిజన పార్లమెంటు సభ్యులు అట్లా తలపడగలరా? కానీ ప్రగతిశీల శిబిరంలోని మేం ఏనాడూ ప్రజా వేదికలపై సమ్మక్కసారక్కల సాహసాన్ని ప్రదర్శించలేకపోయాం. న్యూజిలాండ్ మావోరి బృందంలోని హాకా నృత్యం కొత్త ఆలోచనకు బీజం వేసింది. ప్రొ. కొల్లాపురం విమల చెబుతున్నట్లు నాగరికత నదుల అంచున కాదు, అడవిలోనే పుట్టిందన్న విషయం స్ఫురణకు వచ్చింది. ఆదివాసుల గోండ్వానా ఉనికి నేటిది కాదని ఈ ఆదివాసుల నేలపైన భారతదేశ పనిముట్లు, మడగాస్కర్ పనిముట్లకు ఉన్న పోలికలు చిత్రాల ద్వారా ఆమె వివరించింది. చరిత్ర పరిశోధనకు ఉపయోగపడే ఎన్నో ఆదివాసీ భాషలు (రాజ్యాంగం గుర్తించినవి సైతం) అంతర్ధానమవుతున్న స్థితిలో మనం కోల్పోతున్న చరిత్ర, భాష సంస్కృతులన్నీ ఒక్క మేడారం మాతృస్వామిక ప్రేమలను కాపాడుకుందా'మన్న పిలుపుతో ఓయూ విద్యార్థులు ఈ ఏడాది నూతన కార్యక్రమానికి నాంది పలికారు. వైవిధ్యభరితమైన తెలంగాణ చరిత్రలో, పితృస్వామిక సంకెళ్లను తెంచుకుని రాణి రుద్రమదేవి కాకతీయ సామ్రాజ్యానికి పట్టపురాణి అయింది. సమ్మక్కసారలమ్మల పోరాటాన్ని నెత్తుటేరుల్లో ముంచిన ఆమె మనుమడు ప్రతాపరుద్రుణ్ణి ఢిల్లీ పాదుషాలు బందీగా తీసుకుపోతున్నప్పుడు ఆయన నర్మదా నదిలో దూకి ఆత్మార్పణ చేసుకున్నాడు. ఇది తెలంగాణ ఆత్మగౌరవానికి నాంది పలికిందని ప్రొఫెసర్ కేశవరావు జాదవ్ అన్నారు. అయితే రాజ్యం కోసం ఆత్మార్పణ చేసుకున్న రాజు చరిత్ర శిలా శాసనాల్లో ఉంటే ఆదివాసుల కోసం పోరాడిన సమ్మక్కసారక్క, పగిడిద్దరాజుల సాహసం ప్రజల విశ్వాసాల్లో నిలిచి ఉంది. జంపన్న ఆత్మార్పణ సంపెంగ వాగును జంపన్న వాగుగా మార్చింది. యుద్ధంలో గాయపడి శత్రువు చేతికి చిక్కని సమ్మక్క నెత్తుటి బొట్లను కుంకుమ వర్ణంలో ప్రజలు నేటికీ ఆరాధిస్తున్నారు. ఇది ధీరత్వమా? దైవత్వమా? ఆదివాసి కోణం నుంచి నిర్వచించుకుని ప్రగతిశీల శిబిరం కదిలి రావాలి. ఈ సందర్భంగా ఎక్కడో న్యూజిలాండ్‌లో సరిగ్గా 13వ శతాబ్దిలో స్థిరపడ్డ మావోరి తెగ ప్రజలు మేడారం జాతరకు కదిలి వచ్చారు.గతం నుంచి గుణపాఠాలు తీసుకుని, వర్తమానాన్ని పాఠంగా నేర్చుకుంటూ భావి సాంస్కృతికోద్యమానికి బాటలు వేసుకోవడానికి ఇదొక మంచి సందర్భం. మాతృస్వామ్యానికి ఆనవాళ్లుగా ఉన్న తెలంగాణ గ్రామ లోగిళ్ళను కమ్మేస్తున్న పితృస్వామ్య సంస్కృతిలో ఏడుగురు అక్క చెల్లెళ్లయిన గ్రామ దేవతలు కనుమరుగవుతున్న క్రమానికి భిన్నంగా మేడారంలో అమ్మల కొలుపు పెరుగుతూ వస్తోంది. ఆ జనజాతర విస్తరిస్తుండగా మేడారంలో సమ్మక్క సారలమ్మల విగ్రహాలు చేయించి, అక్కడో గుడి నిర్మాణం చేపట్టి, శాశ్వత పూజారులను నియమించి నిత్య పూజలతో ఆదివాసుల సంప్రదాయాలను కనుమరుగు చేయాలన్న కుట్రలు జరిగాయి. ఆ సమయంలో జనశక్తి నాయకుడు శంకరన్న (కృష్ణారెడ్డి) నాయకత్వంలో సాంస్కృతిక రంగంలో జరిపిన వర్గ పోరాటానికి ముందు వరుసలో ఉన్నవాళ్లలో సీతక్క కూడా ఒకరు. యాదృచ్ఛికంగా ఇప్పుడు ఆమె మంత్రిగా ఉంటూ సమ్మక్క సారలమ్మల గద్దెలను బ్రాహ్మణీకరించకుండా ఆధునికీకరించడంలో కూడా ముందున్నారు. అక్కడే జన సమూహాన్ని ఉద్దేశించి మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 'సమ్మక్కసారక్కల ధీరత్వమే దైవత్వంగా కొలువబడుతున్నదని' అభివర్ణించారు. 1946లో వరంగల్ సుబేదార్‌గా ఉన్న అమీర్ అలీఖాన్ పర్యవేక్షణలో కూడా ఆదివాసీ సంప్రదాయాలకు ఘనమైన గౌరవం దక్కిందని ప్రతీతి. 1996లో ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం ఈ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించింది. మేడారం జాతరపై కొన్ని అకడమిక్ పరిశోధనలు జరిగాయి. ఇటీవల పలు వ్యాసాలు వెలువడ్డాయి. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆహ్వానంతో సి.డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మావోరి తెగవారి సంప్రదాయ హాకా నృత్యం రవీంద్రభారతిలో జనవరి 28న ప్రదర్శితమైంది. జాతరలోనే కాదు దేశమంతా జరుగుతున్న ఆదివాసుల మేళాల నుంచి మనం గ్రహించాల్సిందే. సమ్మక్కసారక్కల తిరుగుబాటు నుంచి సాంస్కృతిక అస్తిత్వ ప్రకటనను ఎగరేయాల్సిన రోజే మన దిద్దుబాటుకు నాంది పలకాలి. ఈ ఆత్మీయ అనుబంధంతో సమ్మక్కసారక్కల గద్దెల్ని సందర్శించి ప్రజా సాంస్కృతిక పతాకాన్ని ఎగిరేద్దాం.

# ఫ్రాన్స్ రవాణా మంత్రితో కేంద్ర మంత్రి రామ్‌మోహన్ నాయుడు భేటీ

**-భారత్‌ఫ్రాన్స్ విమాన అనుసంధాన బలోపేతంపై చర్చ**
**-ఆధునిక ఎయిర్ మొబిలిటీ, ఎస్ఏఎఫ్‌పై సహకారం**
**-విమానయాన శిక్షణ వ్యవస్థ అభివృద్ధికి ప్రాధాన్యం**



**ఫిబ్రవరి-1 పల్లె వెలుగు:**
కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు కింజరపు ఫ్రాన్స్ అధ్యక్షుడి రాష్ట్ర పర్యటనకు ముందు ఫ్రాన్స్ రవాణా మంత్రి ఫిలిప్ టాబరోట్ నేతృత్వంలోని ఫ్రెంచ్ ప్రతినిధి బృందాన్ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో భారత్‌ఫ్రాన్స్ మధ్య దీర్ఘకాలిక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపై చర్చ జరిగింది.ప్రధానంగా రెండు దేశాల మధ్య విమాన అనుసంధానాన్ని విస్తరించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ప్రస్తావించారు. పెరుగుతున్న నగరీకరణ, ప్రయాణ అవసరాలకు అనుగుణంగా భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అడ్వాన్స్‌డ్ ఎయిర్ మొబిలిటీ, సస్టైనబుల్ ఏవియేషన్ ఫ్యూయల్స్ (ఎస్ఏఎఫ్) వంటి సాంకేతికతలపై ద్వైపాక్షిక సహకారం కీలకమని ఆయన పేర్కొన్నారు. భారత్‌ను ప్రపంచ స్థాయి విమానయాన శక్తిగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తెలిపారు. గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో భారత విమానయాన రంగం వేగంగా ముందుకు సాగుతోందని అన్నారు. ఈ క్రమంలో ఫ్రాన్స్‌తో భాగస్వామ్యానికి కీలక స్థంభంగా విమానయాన శిక్షణ, స్కిల్లింగ్ వ్యవస్థ అభివృద్ధి నిలవనుందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇరు దేశాల మధ్య సాంకేతిక పరిజ్ఞానం, మానవ వనరుల అభివృద్ధి రంగాల్లో మరింత సన్నిహిత సహకారం కొనసాగుతుందని కేంద్ర మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్‌ఫ్రాన్స్ వ్యూహాత్మక సంబంధాలకు ఇది మరో బలమైన అడుగుగా నిలుస్తుందని తెలిపారు.

# మోడీ నియంతృత్వ విధానాలను వ్యతిరేకిస్తూ నల్లజెండాలతో కొత్తపల్లి రేణుక



**ఫిబ్రవరి-1 పల్లె వెలుగు:**
కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చాక అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యంగా కార్మికులకు, కర్షకులకు మోడీ చేస్తున్న ద్రోహాన్ని నిరసిస్తూ నాలుగు లేబర్ కోడ్ లను ఎత్తివేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నల్లజెండాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చాక ముఖ్యంగా కార్మికులు కష్టపడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడులను తెచ్చి తీరని అన్యాయం చేశారు అదేవిధంగా రైతులకు గిట్టుబాటు ధర లేకుండా ఎం ఎస్ పి ధరను పెంచకుండా రైతులకు న్యాయం చేస్తూ ఉన్నాడు అదేవిధంగా పెట్రోల్ డీజిల్ గ్యాస్ వంటి నిత్యవసరాల ధరలు పెంచి సామాన్యులు బతికే పరిస్థితి లేకుండా చేశారు దేశంలో అన్ని వర్గాల ప్రజల. పుట్ట కొట్టి కార్పోరేటుకు దేశ సంపదను దోచిపెడుతున్న మోడీ నియంతృత్వ విధానాలను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని తెలుపుతూ నల్ల జెండాలతో నిరసన తెలియజేశారు భారత్‌ను ప్రపంచ స్థాయి విమానయాన శక్తిగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తెలిపారు. గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ దార్శనిక ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తెలిపారు. గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో భారత విమానయాన రంగం వేగంగా ముందుకు సాగుతోందని అన్నారు. నాయకత్వంలో భారత విమానయాన రంగం వేగంగా ముందుకు సాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు రైతులకు గిట్టుబాటు ధర లేకుండా ఎం ఎస్ పి ధరను పెంచకుండా రైతులకు న్యాయం చేస్తూ ఉన్నాడు అదేవిధంగా పెట్రోల్ డీజిల్ గ్యాస్ వంటి నిత్యవసరాల ధరలు పెంచి సామాన్యులు బతికే పరిస్థితి లేకుండా చేశారు దేశంలో అన్ని వర్గాల ప్రజల. పుట్ట కొట్టి కార్పోరేటుకు దేశ సంపదను దోచిపెడుతున్న మోడీ నియంతృత్వ విధానాలను ప్రతి ఒక్కరు గొడ్డలి నరసన్న, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ ఉపాధ్యక్షులు సంతోషి సహాయ కార్యదర్శి సూరం రేణుక పట్టణ కార్యదర్శి ఎస్.కె గులాం తదితరులు పాల్గొన్నారు.

# పులికాట్ పర్యాటకానికి ఊతం-రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు



**ఫిబ్రవరి-1 పల్లె వెలుగు:**
కేంద్ర ప్రభుత్వ తాజా బడ్జెట్‌లో ప్రకటించిన పలు నిర్ణయాలు జిల్లాకు గణనీయమైన ప్రయోజనాలు కలిగించనున్నాయి. రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిపెడుతున్న పులికాట్ సరస్సుపై కేంద్ర ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించింది. కేంద్ర ప్రభుత్వ తాజా బడ్జెట్‌లో ప్రకటించిన పలు నిర్ణయాలు జిల్లాకు గణనీయమైన ప్రయోజనాలు కలిగించనున్నాయి. రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిపెడుతున్న పులికాట్ సరస్సుపై కేంద్ర ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించింది. సూళ్ళూరుపేట, తడ మండలాల పరిధిలో వున్న ఈ సరస్సు మంచి నీటి, సముద్ర నీటి మిశ్రమం. దీంతో ఇక్కడ ప్రత్యేక పర్యావరణం ఏర్పడింది. ఏటా అక్టోబరు నుంచీ ఆరు నెలల పాటు సుదూర దేశాల నుంచీ అనేక రకాల పక్షులు వేలాదిగా ఇక్కడికి వచ్చి సేద దీరుతున్న సంగతి తెలిసిందే. పులికాట్ సరస్సులోని తక్కువ లోతు నీటిలో చేపలు, పురుగులు తింటూ అక్కడే గూళ్ళు కట్టుకుంటున్నాయి. గుడ్లు పెట్టి పిల్లల్ని పొదిగి అవి పెద్దయ్యే వరకూ ఇక్కడే వుంటున్నాయి. ఆపై తమతమ నెలవులకు వేల కిలోమీటర్లు తిరుగు ప్రయాణమవుతున్నాయి. ఈ పక్షులు ఏటా వేలాది మంది పర్యాటకులకు కనువిందు చేస్తున్నాయి. వీటిని ఆధారం చేసుకుని ఏటా ప్రభుత్వం స్టేట్ ఫెస్టివల్‌గా ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పటి వరకూ పులికాట్ సరస్సు ప్రాంతంలో గానీ, దొరవారిసత్రం మండలం నేలపట్టు పక్షుల అభయారణ్యం ప్రాంతంలో గానీ నేలపైనుంచే పక్షులను వీక్షించాల్సి వుంది. దీంతో పర్యాటకులకు పులికాట్ సరస్సు పూర్తి స్థాయి సుందర దృశ్యాలు, నేలపట్టు పక్షుల అభయారణ్యపు సొగసులు తృప్తిగా వీక్షించే పరిస్థితి లేదు. నేలపట్టులో ఒకే ఒక బర్డ్ వాచింగ్ టవర్ వున్నా అది చాలా తక్కువ ఎత్తులో వుంది. దానిపైకి కూడా సందర్శకులను, పర్యాటకులను అనుమతించడం లేదు.ఈ పరిస్థితుల్లో ఆదివారం నాటి కేంద్ర బడ్జెట్ ప్రసంగంలో పులికాట్‌లో బర్డ్ వాచింగ్ టవర్లు ఏర్పాటు చేస్తామని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఎత్తైన వాచింగ్ టవర్స్ కనుక ఏర్పాటు చేస్తే పర్యాటకుల అనుభూతి అనేక రెట్లు పెరిగే అవకాశముంది. అలాగే పులికాట్, నేలపట్టు సహజ సౌందర్యం వీడియోలు, ఫోటోల ద్వారా మరింత విస్తృత ప్రచారం పొందే అవకాశముంది. దానికనుగుణంగా పర్యాటకుల సంఖ్య కూడా గణనీయంగా పెరగనుంది. దానితో పాటే ఆ ప్రాంత యువతకు ఉపాధి కూడా లభించనుంది. కేంద్ర ప్రభుత్వం కొత్త బడ్జెట్‌లో ప్రతిపాదించిన హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్ పరిధిలోకి తిరుపతి చేరింది. అయితే ఈ కారిడార్ కింద నిర్మించే ప్రత్యేక రైల్ ట్రాక్ తిరుపతి నగరం మీదుగా కాకుండా రేణిగుంటలోని విమానాశ్రయం సమీపాన వెళుతుంది. విమానాశ్రయంతో కనెక్టివిటీ వుండేలా దానికి సమీపాన రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయనున్నారు. వాస్తవానికి జిల్లాలో గూడూరు, తిరుపతి ఎయిర్‌పోర్టులను కలుపుతూ కారిడార్ వెళుతుంది. ఇదివరకూ గూడూరు జిల్లా పరిధిలోనే వున్నప్పటికీ ఇటీవల జిల్లాల పునర్విభజనతో నెల్లూరు పరిధిలోకి వెళ్ళిన సంగతి తెలిసిందే. దీంతో ఇపుడు జిల్లాలో హైస్పీడ్ రైల్ కారిడార్‌లో తిరుపతి ఎయిర్ పోర్టు ప్రాంతం ఏకైక స్టేషన్ కానుంది. హైస్పీడ్ రైల్ కారిడార్‌తో చెన్నై, హైదరాబాదులకు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనుంది. దీనివల్ల ప్రతిపాదిత తిరుపతి స్టేషన్ నుంచీ రెండు నగరాలకు వెళ్ళే ప్రయాణికుల సంఖ్య పెరగనుంది.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
సోమవారం 02-02-2026

## సంపాదకీయం

# ఇరాన్‌పై మరింత కేంద్రీకరణ!

ఇరాన్‌పై అమెరికా దాడి ముప్పు కొనసాగుతూనే ఉంది. ప్రపంచం ఊహించని రీతిలో వెనెజులా అధ్యక్షుడు మదురో దంపతులను కిడ్నాప్ చేసి తమ దేశానికి తీసుకుపోయిన ట్రంప్ గూండాగిరి అలాంటిదే మరోచర్య ద్వారా ప్రపంచంలో తమకు ఎదురులేదని చెప్పేందుకు, దేశాల నేతలను భయపెట్టేందుకు పూనుకుంది. ఆ ఊపుతోనే ఇరాన్‌పై కూడా కాలుదువ్వుతున్నది. అయితే ఇరాన్‌కు వెనెజులాకు పోలికే లేదన్నది తెలిసిందే. గతేడాది దాడిలో తన అణుస్థావరాలతో పాటు అగ్రనాయకత్వాన్ని కూడా రక్షించుకున్న ఇరాన్ ఆ తర్వాత మరింత అప్రమత్తమైంది, వెనెజులా పరిణామాల తర్వాత ఇంకా జాగ్రత్త పడుతుందని వేరే చెప్పనవసరం లేదు. ప్రపంచంలోనే అతిపెద్దదైన అబ్రహాం లింకన్ విమాన వాహక నౌకతో సహా అనేక యుద్ధ నౌకలు, వేలాదిమంది సిబ్బందిని ఇరాన్ సమీపానికి వాషింగ్టన్ తరలిస్తున్నది. బుధవారం నాడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి బెదిరింపులకు దిగాడు. సమయం మించిపోతున్నది, అణు ఒప్పందం చేసుకోవాలని, లేకపోతే ఫలితం అనుభవించాల్సి వస్తుందన్నాడు. గతేడాది జరిపిన ఆపరేషన్ మిడ్‌నైట్ హామర్ దాడి కంటే ఈసారి తీవ్రంగా ఉంటుందని, అలాంటి పరిస్థితిని తెచ్చుకోవద్దని పేర్కొన్నాడు. అయితే దాడుల గురించి తమ నేత మనసులోని మాటను ఇంకా బయటపెట్టలేదని అధ్యక్ష భవనవర్గాలు చెప్పటం ప్రపంచాన్ని తప్పుదారి పట్టించే ఎత్తుగడగా చెబుతున్నారు. ఇరాన్‌పై మిలిటరీ దాడులకు తాము వ్యతిరేకమని చైనా పేర్కొన్నది. గతేడాది దాడిలో ఇరాన్ అణ్వస్త్రాలకు అవసరమైన యురేనియం శుద్ధి కేంద్రాలను ధ్వంసం చేశామని అమెరికా గొప్పలు చెప్పుకున్నప్పటికీ అలాంటిదేమీ లేదని తర్వాత వెల్లడైన సంగతి తెలిసిందే. చర్చలకు తాము వ్యతిరేకం కాదని అయితే తమ మీద అక్రమంగా దాడికి దిగితే తాము కూడా దెబ్బకు దెబ్బతీసేందుకు తుపాకి ట్రిగ్గర్‌పై వేలుతో సిద్ధంగా ఉన్నట్లు టెహరాన్ ప్రకటించింది. వెనెజులాపై దాడికి ముందుకు కరీబియన్ సముద్ర ప్రాంతంలో పెద్ద ఎత్తున బలగాల సమీకరణ గావించిన సంగతి తెలిసిందే. అయితే నికొలస్ మదురో ను కిడ్నాప్ చేసినంత సులభంగా ఇరాన్ అగ్రనేత ఖామైనీని పట్టుకోవటం గానీ, ఇరాన్‌పై దాడి చేయటం గానీ అంతతేలిక కాదన్నది స్పష్టం. అంతర్జాతీయ మధ్యవర్తులతో సంబంధాల్లో ఉన్నాం తప్ప అమెరికాకు తామేమీ చర్చల ప్రతిపాదనలను పంపలేదని, ప్రాధేయపడటం లేదని, గత కొద్దిరోజులుగా అమెరికా ప్రతినిధులతో ఎలాంటి మాటలు లేవని ఇరాన్ ప్రకటించింది. అమెరికా దాడి జరిపితే ప్రతిఘటించేందుకు సిద్ధంగా ఉన్నట్లు, ఎందుకు పెట్టుకున్నాంరా బాబూ అన్నరీతిలో నష్టం కలిగించే రీతిలో ప్రత్యర్థులను దెబ్బతీస్తామని మిలిటరీ అధికారులు చెప్పారు. ఈ చర్యలతో పాటు ఇరాన్-గల్ఫ్‌దేశాల మధ్య ఉన్న హార్ముజ్ జలసంధిలో చమురు రవాణా నౌకలను అడ్డుకుంటామని ఆ ప్రాంతంలోని దేశాలకు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ దళాల అధికారులు స్పష్టం చేశారు. ఇదే జరిగితే మరోసారి చమురు సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతుంది, ఈ నేపథ్యంలోనే ఇరాన్‌పై దాడి అనగానే ప్రపంచంలో అనేక దేశాలలో స్టాక్‌మార్కెట్లు ప్రతికూలంగా స్పందించాయి. ఇరాన్‌ను రెచ్చగొట్టేందుకు ఐరోపా యూనియన్ నేతలు అమెరికాతో చేతులు కలుపుతున్నారు. మరికొన్ని ఆంక్షలతో పాటు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్‌ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించే అంశాన్ని పరిశీలించేందుకు గురువారం నాడు భేటీ జరిపారు. గతంలో వ్యతిరేకించిన ఫ్రాన్స్ తన వైఖరి మార్చుకొని మద్దతిస్తున్నట్లు ప్రకటించింది. ఇరాన్ ప్రస్తుతం చాలా బలహీనమైన స్థితిలో ఉందని, ఒప్పందం తమకు ఎంతో మేలు చేస్తుందని అమెరికా చెప్పుకుంటున్నది. గత కొన్నేళ్లుగా పశ్చిమదేశాలు విధించిన ఆంక్షలతో ఇబ్బందులు పడుతున్నది నిజమే అయినప్పటికీ శరణు వేటడానికి టెహరాన్ సిద్ధంగా లేదు. ప్రభుత్వం గతం కంటే బలహీనంగా ఉందని, ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోవటానికి సిద్ధంగా ఉన్నట్లు, మరోసారి జనం వీధులకు ఎక్కుతారని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పార్లమెంటరీ కమిటీ ముందు చెప్పాడు. దానంతట అదే కూలిపోయేస్థితి ఉందని చెబుతూనే దాడులకు ఎందుకు సన్నద్ధమౌతున్నట్లు? అమెరికా వ్యవహారశైలిని చూసినపుడు నిజంగానే ఒకవేళ అణుఒప్పందానికి ఇరాన్ అంగీకరించినప్పటికీ గతంలో మాదిరి అమెరికా కట్టుబడి ఉంటుందన్న గ్యారంటీ లేదు. గతేడాది దాడిలో ఇరాన్ అణ్వస్త్రాలకు అవసరమైన యురేనియం శుద్ధి కేంద్రాలను ధ్వంసం చేశామని అమెరికా గొప్పలు చెప్పుకున్నప్పటికీ అలాంటిదేమీ లేదని తర్వాత వెల్లడైన సంగతి తెలిసిందే. చర్చలకు తాము వ్యతిరేకం కాదని అయితే తమ మీద అక్రమంగా దాడికి దిగితే తాము కూడా దెబ్బకు దెబ్బతీసేందుకు తుపాకి ట్రిగ్గర్‌పై వేలుతో సిద్ధంగా ఉన్నట్లు టెహరాన్ ప్రకటించింది. వెనెజులాపై దాడికి ముందుకు కరీబియన్ సముద్ర ప్రాంతంలో పెద్ద ఎత్తున బలగాల సమీకరణ గావించిన సంగతి తెలిసిందే. అయితే నికొలస్ మదురో ను కిడ్నాప్ చేసినంత సులభంగా ఇరాన్ అగ్రనేత ఖామైనీని పట్టుకోవటం గానీ, ఇరాన్‌పై దాడి చేయటం గానీ అంతతేలిక కాదన్నది స్పష్టం. అంతర్జాతీయ మధ్యవర్తులతో సంబంధాల్లో ఉన్నాం తప్ప అమెరికాకు తామేమీ చర్చల ప్రతిపాదనలను పంపలేదని, ప్రాధేయపడటం లేదని, గత కొద్దిరోజులుగా అమెరికా ప్రతినిధులతో ఎలాంటి మాటలు తర్వాత వెల్లడైన సంగతి తెలిసిందే. చర్చలకు తాము వ్యతిరేకం కాదని అయితే తమ మీద అక్రమంగా దాడికి దిగితే తాము కూడా దెబ్బకు దెబ్బతీసేందుకు తుపాకి ట్రిగ్గర్‌పై వేలుతో సిద్ధంగా ఉన్నట్లు టెహరాన్ ప్రకటించింది. వెనెజులాపై దాడికి ముందుకు కరీబియన్ సముద్ర ప్రాంతంలో పెద్ద ఎత్తున బలగాల సమీకరణ గావించిన సంగతి తెలిసిందే. అయితే నికొలస్ మదురో ను కిడ్నాప్ చేసినంత సులభంగా ఇరాన్ అగ్రనేత ఖామైనీని పట్టుకోవటం గానీ, ఇరాన్‌పై దాడి చేయటం గానీ అంతతేలిక కాదన్నది స్పష్టం. లేవని ఇరాన్ ప్రకటించింది. మరోసారి ఒప్పందం కుదిరినప్పటికీ ఇరాన్ అంతర్గత వ్యవహారాల్లో వాషింగ్టన్ జోక్యం అంతర్జాతీయ మధ్యవర్తులతో సంబంధాల్లో ఉన్నాం తప్ప అమెరికాకు తామేమీ చర్చల ప్రతిపాదనలను పంపలేదని, ప్రాధేయపడటం లేదని, గత కొద్దిరోజులుగా అమెరికా ప్రతినిధులతో ఎలాంటి మాటలు తర్వాత వెల్లడైన సంగతి తెలిసిందే. చేసుకోదన్న నమ్మకం కూడా లేదు. మేకపిల్లను మింగదలచుకున్న తోడేలు ఇరాన్ ప్రస్తుతం చాలా బలహీనమైన స్థితిలో ఉందని, ఒప్పందం తమకు ఎంతో మేలు చేస్తుందని అమెరికా చెప్పుకుంటున్నది. ఏదో ఒక సాకుతో అపని చేస్తుంది, అందుకే ఇరాన్ తాడోపేడో తేల్చుకొనేందుకే సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తోంది!

# పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదిముర్ము చేసిన ప్రసంగం

**ఫిబ్రవరి-1 పల్లె వెలుగు:** కేంద్రబడ్జెట్ సందర్భంగా వాస్తవ పరిస్థితులకు భిన్నంగా ఉన్నది. వికసిత్ భారత్ చుట్టూ 'అభివృద్ధి'ని అమర్చి అసలు విషయాలను పక్కనపెట్టింది. గత పదేళ్లలో దేశంలోని సుమారు ఇరవై ఐదు కోట్ల ప్రజలు పేదరికం నుంచి బయపడ్డారన్నది ఆమె ఉపన్యాసంలోని ప్రధానమైన అంశం. దీన్ని ఏ విధంగా లెక్కించారో చెప్పలేదు. ఒకపక్క ప్రపంచ ఆకలి సూచీ ప్రకారం ఆకలిగొన్న జనాభా అత్యధికంగా ఉన్న దేశాల్లో భారత దేశం ఎగబాకింది. ఇప్పుడది నూట పదిహేను దేశాలకు గాను వందవ స్థానానికి చేరింది. కానీ, మన దేశంలో పేదరికం దాదాపు అదృశ్యం అయిపోయినట్టు లెక్కలు చూపడం ఆందోళనకరం. గణాంకాల ఆధారంగా చెప్పబడే పేదరికం సామాజిక వాస్తవాలను సాక్షాత్కరించదు. ఆరోగ్యం, విద్య, మంచి నీరు, ఆహారం, ఆర్థిక భద్రత వంటి అంశాలను కలిపి పేదరికాన్ని నిర్వచించాలి. నేటికీ ప్రజానీకంలో అత్యధిక శాతం నెలనెలా వచ్చే ఐదుకిలోల ఉచిత బియ్యం కోసం ఎదురు చూడటం దేశంలోని వాస్తవ పరిస్థితులకు ప్రతిబింబం. దేశంలోని తొంభై శాతం ప్రజల సంపదంతా పదిశాతం కుబేరుల వద్ద పోగై ఉన్నది. ఇంత తీవ్రమైన అస మానతలకు కారణం పెట్టుబడిదారి ప్రయోజనాల్ని పాలకులు నెరవేర్చిన ఫలితం! ఇంకా.. జలజీవన్ కింద ప్రజలందరికీ తాగునీరందిస్తున్నామని చెప్పారు. మారుమూల పల్లెలే కాదు, స్వచ్ఛమైన నీరందని పట్టణాలు, నగరాలు కూడా దేశంలో ఉన్నాయి. ఇటీవల నీరు కలుషితమై మధ్యప్రదేశ్‌లో పదిహేను మందికిపైగా మరణించారు. మహారాష్ట్రలో కొంతమంది ఆస్పత్రిపాలయ్యారు. ఈ రెండు రాష్ట్రాలను పాలించేది 'డబులింజన్' సర్కార్‌లే. క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇలా ఉంటే వాటిని కప్పిపుచ్చడం సమంజసమేనా? దేశంలో పదికోట్ల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చినట్టు చెప్పారు. మరి గ్యాస్ ధర ఎందుకు పెంచారు? బీజేపీ అధికారంలోకి రాక ముందు రూ.400 ఉన్న గ్యాస్ సిలిండర్ ధర తాజాగా రూ. వెయ్యికి ఎకబాగింది. దీని గురించి మాట్లాడకుండా గ్యాస్ కనెక్షన్ల గురించి మాట్లాడం హాస్యాస్పదం. పెరిగిన నిత్యాసవరాల ధరలు సామాన్యులకుముచ్చెమటలు పట్టిస్తున్నాయి. పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్నంటాయి. "ఏం కొనేటట్టు లేదు..ఏం తినేటట్టు లేద'న్న పాట ప్రజల జీవితంలో భాగమైపోయింది. దీని గురించి ఎవరూ మాట్లాడరేం? గమ్మత్తయిన విషయమేమంటే? జీఎస్టీ స్లాబుల తగ్గింపుతో ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందని చెప్పుకొచ్చారు. జీఎస్టీని తీసుకొచ్చింది కార్పొరేట్లకు లాభాలు కట్టబెట్టేందుకు. ఉత్పత్తి చేసిన వస్తువులు అమ్ముడుపోక మళ్లీ సవరణలు చేసింది కూడా వారి కోరిక మేరకే! దాన్ని కొనుగోలుశక్తి పెరగడంగా చూపితే ఇంతకన్నా మోసకారితనం వేరే ఉండదు! అయినా ఆ స్లాబులు కూడా సామాన్యుల దరిచేరేవి కావు, అందులోనూ ధనవంతులకే ఉపయోగాలెక్కువ. ధాన్యం ఉత్పత్తిలో ప్రపంచంలోనే మొదటిస్థానంలో ఉన్నామని చెప్పారు. దేశ, విదేశాల నుంచి దిగుమతులు చేసుకుంటున్న ఉత్తత్తుల మాటేమిటి? ట్రంప్ టారిఫ్‌లతో వ్యవసాయానికి ముప్పు



ముంచుకొస్తున్న మోడీ మౌనముద్ర వీడలేదు. పైగా ఆకలిచావులు ఆగడం లేదు. రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. వారికి ఇస్తామన్న కనీస మద్దతు ధర హామీ ఏమైనట్టు? పంటభూమిలోనే నిలువెత్తు గోయితీసి కప్పిపెట్టారు! అలాగే రాష్ట్రపతి ప్రసంగంలో 2047 నాటికి వికసిత్ భారత్‌గా దేశం రూపుదిద్దుకుంటుందని, ఆ లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. మరోపక్క దేశాన్ని పట్టిపీడిస్తున్న నిరుద్యోగం ఊసే ఎత్తలేదు. ఏడాదికి రెండుకోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీ ఎప్పుడో అటకెక్కింది. టీలు, పకోడీలు అమ్ముకోవడం కూడా ఉద్యోగమే అన్న వారికి నిరుద్యోగం ఏం కనిపిస్తుంది? పొరుగున ఉన్న పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లతో పోల్చిన మనదేశంలోనే నిరుద్యోగం ఎక్కువ. ఎనభైమూడు శాతం ఇంజనీరింగ్ పట్టభద్రులకు ఉద్యోగాలు లేవని పలు నివేదికలు స్పష్టం చేస్తున్నవి. సెంటర్‌ఫర్ మానిటరింగ్ ఎకానమీ నివేదిక దేశంలో 7.2శాతం నిరుద్యోగం ఉన్నట్టు వెల్లడించింది. వీటన్నింటిని దాచి ఆత్మనిర్భర్ భారత్‌ను వల్లెవేయడం ప్రజల్ని ఏమార్చడమే. మరీ అన్యాయమైన విషయం ఏమిటంటే? గ్రామీణ ఉపాధి కల్పన కోసం వీబీ జీ రామ్ జీ తీసుకొచ్చినట్టు చెప్పారు. మహాత్మాగాంధీ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దానిస్థానంలో ఉపాధికి గ్యారంటీలేని పథకాన్ని రూపొందించారు. ఒక హక్కుగా ఉన్న ఉపాధి, పాలకుల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడేలా చేయడం, దాన్ని గొప్పగా ప్రకటించుకోవడం మోడీ సర్కార్‌కే చెల్లింది. రాష్ట్రపతి ప్రసంగమంతా వికసిత్ భారత్, అభివృద్ధి, భారత్ విజయం, అనే 'కథనంగా' సాగింది. సమాజ వ్యధల, ప్రధాన ఆర్థిక సవాళ్లపై సమగ్ర విశ్లేషణ ఇవ్వలేదు. అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ చుట్టూ అధికార ఎజెండాను ప్రతిబింబించింది. సామాజిక సంక్షేమం, నిరుద్యోగం, ఉపాధి అంశాల ప్రాధాన్యతను విస్మరించింది.

# ఇరాన్ దౌత్య యత్నాలు ముమ్మరం

**ఫిబ్రవరి-1 పల్లె వెలుగు:** అమెరికా దళాలు దాడి చేసే అవకాశాలు కన్పిస్తుండడంతో దౌత్య ప్రయత్నాలను ఇరాన్ ముమ్మరం చేసింది. ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న విషయం తెలిసిందే. రెండు దేశాల మధ్య సైనిక ఘర్షణ తప్పదన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో యుద్ధాన్ని నివారించేందుకు పలు దేశాలుడ ముఖ్యంగా ఇరాన్ పొరుగున ఉన్న దేశాలు రంగంలోకి దిగి దౌత్య యత్నాలు ప్రారంభించాయి. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ఇస్తాంబుల్ చేరుకొని టర్కీ విదేశాంగ మంత్రి హకన్ ఫిదన్, దేశాధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగన్‌లతో చర్చలు జరిపారు. చర్చల అజెండా ఏమిటో నిర్దిష్టంగా తెలియకపోయినప్పటికీ ఇరాన్‌లో సైనికపరమైన జోక్యం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేస్తున్న హెచ్చరికల నేపథ్యంలో జరిగిన ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. పాకిస్తాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్‌తో కూడా అగార్చీ టెలిఫోన్ సంభాషణ జరిపారు. ఇరాన్ సార్వభౌమత్వాన్ని గౌరవించాలన్న తమ వైఖరిని దార్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఇతర దేశాల ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవడాన్ని తప్పుపడుతూ ఉగ్రవాదాన్ని ఖండించారు. మరోవైపు పాక్ ప్రధాని షావీఖీఎబాజ్ షరీఫ్ కూడా ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో సంభాషించారు. దౌత్య యత్నాలలో ఈజిప్ట్, సౌదీ అరేబియా, గల్ఫ్ దేశాలు కూడా భాగస్వాములు అవుతున్నాయి. ఈజిప్ట్ సీనియర్ దౌత్యవేత్త అబ్దెలట్టీ రెండు రోజుల క్రితం అగార్చీతోనూ, అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్‌కాఫ్‌తోనూ విడివిడిగా మాట్లాడారు. సైనిక చర్యలకు తన గగనతలాన్ని, భూభాగాన్ని ఉపయోగించుకునేందుకు అనుమతించబోనని సౌదీ అరేబియా ఇప్పటికే స్పష్టం చేసింది. యూఏఈ కూడా ఇదే భరోసా ఇచ్చింది. భారత జాతీయ భద్రతా సహాయ సలహాదారు పవర్ కపూర్ టెహ్రాన్ వెళ్లి అక్కడి నేతలతో చర్చించారు. నిరసనకారులపై ఇరాన్ అణచివేతను ఖండిస్తూ ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి గత వారం ఆమోదించిన తీర్మానాన్ని భారత్ వ్యతిరేకించిన విషయం తెలిసిందే. ఈ తీర్మానాన్ని చైనా కూడా వ్యతిరేకించింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి గాజాపై తాజాగా ఇజ్రాయిల్ సైన్యం జరిపిన కాల్పుల్లో ఆరుగురు చిన్నారు లుసహా 31 మంది ప్రాణాలు కోల్పో యారు. కాల్పుల విరమణ అమలులోకి వచ్చిన తరువా త ఇప్పటివరకూ 509 మందిని ఇజ్రాయిల్ బలిగొనడం గమనార్హం. శనివారం తెల్లవారు జామున గాజా సిటీ, ఖాన్‌యూ నస్ నగరాలపై ఇజ్రాయిల్ సైన్యం బాంబు దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో మొత్తంగా 31మంది పాలస్తీనియన్లు మృతి చెందినట్లు వైద్య వర్గాలు మీడియాకు వెల్లడించాయి. గాజా సిటీలోని షేక్ రద్వాన్ పరిసరాల్లో గల పోలీసు ప్రధాన కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని శనివారం తెల్లవారుజామున జరిగిన బాంబు దాడిలో ఏడుగురు మరణించినట్లు అల్‌షిఫా ఆసుపత్రి వర్గాలు మీడియాకు తెలిపాయి. పోలీసు కార్యాలయం శిథిలాల నుండి మృతదేహాలను సహాయ కార్యకర్తలు వెలికితీస్తున్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం వుందని భావిస్తున్నారు. మరోవైపు సెంట్రల్ గాజాలో



ఐదుగురు, దక్షిణ గాజాలోని అల్- మవాసి ప్రాంతంలో ఏడుగురు మృతి చెందినట్లు మీడియా తెలిపింది. రఫా క్రాసింగ్ తెరవడానికి ముందే హింసాత్మక దాడులు. ఈజిప్ట్‌తో గాజాను కలిపే రఫా క్రాసింగ్‌ను తిరిగి తెరవడానికి ఒక రోజు ముందుగా ఈ హింసాత్మక దాడులు చోటు చేసుకున్నాయి. అక్టోబరు 10న గాజాలో కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు జరిగిన కాల్పుల్లో 509మందికి పైగా పాలస్తీనియన్లు మరణించారని, 1405 మంది గాయపడ్డారని గాజా ప్రభుత్వ మీడియా కార్యాలయం వెల్లడించింది. గతేడాది అక్టోబరు నుండి ఇప్పటివరకు 1300సార్లు ఇజ్రాయిల్ కాల్పుల విరమణ ఉల్లంఘనలకు పాల్పడింది. నివాస సముదాయాలపై కూడా దాడులు ఎక్కువగా జరిగాయని తెలిపింది. దాదాపు 200సార్లు ప్రజల ఆస్తులపై దాడులు చేసి, ధ్వంసం చేశారని వెల్లడించింది. గత నెల రోజుల కాలంలో 50మందికి పైగా అదుపులోకి తీసుకున్నారు. సైనిక చర్య సమస్యలను పరిష్కరించలేదని, అన్ని దేశాలు ఐరాస ఛార్టర్‌కు కట్టుబడి ఇతర దేశాల ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యాన్ని వ్యతిరేకించాలని ఐరాసలో చైనా శాశ్వత ప్రతినిధి అయిన ఫ్యూ కాంగ్ ఓ చర్చ సందర్భంగా చెప్పారు. అమెరికా, చైనా మధ్య చర్చలకు అవకాశాలు ఉన్నాయని రష్యా అభిప్రాయపడింది. సంయమనం పాటించాలని, సమస్యల పరిష్కారానికి బలప్రయోగానికి దిగవద్దని అన్ని పక్షాలనూ కోరింది. కాగా యుద్ధ నివారణకు జరుగుతున్న దౌత్య ప్రయత్నాలు పరిమిత ప్రభావం మాత్రమే చూపుతాయని నిపుణులు అభిప్రాయపడ్డారు. ఈ యత్నాలు అమెరికా నిర్ణయాలను మార్చకపోవచ్చునని వారు తెలిపారు. ట్రంప్ ఎవరి మాట వినరని, అంతిమంతా తాను అనుకున్న పనే చేస్తారని వ్యాఖ్యానించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com